## విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే **చట్టం మీ చుట్టం** దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక


## జగన్ అక్రమాస్తుల కేసు

### ఐఎఎస్ శ్రీలక్ష్మికి దక్కని ఊరట

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17 **చట్టం న్యూస్** : వైసిపి అధినేత వైఎస్.జగన్ అక్రమస్తుల కేసులో ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. జగన్ అక్రమాస్తుల కేసులో తన పేరును తొలగించాలని కోర్టులో దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సమర్ధిస్తూ సుప్రీం కోర్టు ఈ పిటిషన్ రిజెక్ట్ చేసింది. ఓబులాపురం గనుల కేసులో నిబంధనలకు అనుగుణంగా వెళ్లానని ఐఎఎస్ శ్రీలక్ష్మి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. అయితే శ్రీలక్ష్మి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని, ఆమె మరిది భారీగా అక్రమాస్తులు సంపాదించారని ధర్మాసనానికి సిబిఐ వెల్లడించింది. ఆమె లంచం కూడా డిమాండ్ చేసినట్టు సాక్ష్యాలు వాంగ్మూలం ఇచ్చారని సుప్రీం ధర్మాసనానికి సిబిఐ అధికారులు తెలిపారు. విచారణ అనంతరం శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.


సంపుటి : 14 ● సంచిక : 37 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi బుధవారం 18 ఫిబ్రవరి 2026 ● పేజీలు : 8 ● వెల 2/-


## ప్రత్యూష కేసులో సిద్దార్థరెడ్డికి చుక్కెదురు

### నాలుగు వారాల్లో లొంగిపోవాలని సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17 **చట్టం న్యూస్** : సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్దార్థ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. నాలుగు వారాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన రెండేళ్ల శిక్షను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. పోస్టుమార్టంను అన్ ప్రొఫెషనల్‌గా నిర్వహించారని ఉన్నతన్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా, 2002 ఫిబ్రవరి 23న నటి ప్రత్యూష, ఆమె ప్రియుడు సిద్దార్థ రెడ్డి కలిసి పురుగుల మందు కలిపిన కూల్ డ్రింక్ తాగడం తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో


మిగతా 2వ పేజీలో..


## సంబంధం లేని అంశాలతో సభలో డ్రామా

### వైసిపి సభ్యలు తీరుపై మండిపడ్డ అచ్చన్న

అమరావతి,ఫిబ్రవరి17 **చట్టం న్యూస్** : శాసనమండలిలో వైసీపీ సభ్యుల ఆందోళనపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ మాత్రం సంబంధం లేని అంశాలని సభ దృష్టికి తీసుకొచ్చి.. సభలో పెద్ద డ్రామా సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లపై పగబట్టినట్టుగా వైసీపీ సభ్యులు ప్రవర్తిస్తున్నారని ఫైర్ అయ్యారు. హెరిటేజ్‌కు, తిరుపతి లడ్డూకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సంబంధం లేని సంస్థను తిరుపతి లడ్డూ వివాదంలోకి తీసుకువచ్చి రాద్ధాంతం చేస్తున్నారని దుయ్యబట్టారు.తిరుమల పవిత్రతను దెబ్బతీసింది ఎవరని చిన్న పిల్లలను అడిగినా చెబుతారని
అచ్చెన్నాయుడు అన్నారు. తిరుమల పవిత్రతను వైసీపీ నేతలు, జగన్ కుటుంబం దారుణంగా దెబ్బతీసిందని ధ్వజమెత్తారు. జగన్ బాబాయే తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని ఒప్పుకొన్నారని ప్రస్తావించారు. చేసిన తప్పిదానికి లెంపలేసుకోవాల్సింది పోయి.. ఇంకా వెనకేసుకొచ్చి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఆధారాలు ఉంటే చూపించాలని వైసీపీ సభ్యులను చైర్మన్ కోరాలని అన్నారు. తిరుమల లడ్డూ విషయంలో.. యావత్ హిందూ సమాజం జగన్ అండ్ కోను ఛీకొడుతోందని అచ్చెన్నాయుడు అన్నారు. సభను పక్కదారి పట్టించాలనే ఉద్దేశంతో వైసీపీ సభ్యులు ఆందోళన చేస్తున్నారని మండిపడ్డారు. హిందూ దేవుళ్లు, హిందూ భక్తులపై జగన్‌తో సహా వైసీపీ నేతలు పగపట్టారని ఆగ్రహించారు. హిందూ సాంప్రదాయాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని, వైసీపీ నేతల తీరుని ప్రతి ఒక్కరూ ఖండించాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

## గంజాయి అదుపునకు కఠిన చర్యలు

### ప్రస్తుతం అదుపులోనే ఉందన్న హోంమత్రి

### అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో వెల్లడించిన మంత్రి అనిత



అమరావతి,ఫిబ్రవరి17**చట్టం న్యూస్** : ఏపీ అసెంబ్లీ సమావేశాలు రెండ్రోజుల విరామం అనంతరం మంగళవారం నాలుగవ రోజు ప్రారంభమయ్యాయి. శాసనసభ మొదలైన వెంటనే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఆంధ్రా ఒడిస్సా సరిహద్దులో గంజాయి నియంత్రణపై పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ప్రశ్న లేవనెత్తారు. హోం మంత్రి వంగలపూడి అనిత సమాధానమిస్తూ... ప్రస్తుతం రాష్ట్రంలో గంజాయి నియంత్రణలో ఉందని, కూటమి ప్రభుత్వం రాగానే గంజాయిపై ఉక్కిపాదం మోపినట్లు తెలిపారు. వైసీపీ హయాంలో రాష్ట్రం గంజాయి కేంద్రంగా మారిందని విమర్శించారు. గత


మిగతా 2వ పేజీలో..


## రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేలా బడ్జెట్

### వ్యవసాయ రంగంలో సాంకేతికతకు పెద్దపీట

### బడ్జెట్‌పై చర్చలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

అమరావతి,ఫిబ్రవరి17 :**చట్టం న్యూస్** రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేలా ఎపి బడ్జెట్ ఉందని శాసనసభలో బడ్జెట్‌పై చర్చలో చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఈ బ్జడెట్ రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేదిగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారీ బ్జడెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. మూలధన వ్యయాన్ని భారీగా పెంచడం ద్వారా ఆస్తులు సమకూరుతాయన్నారు. రెవెన్యూ లోటును తగ్గించడం ద్వారా రాష్ట్ర భవిష్యత్తుపై నమ్మకం పెరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు.
వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగాన్ని పెంచారని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు 50 వేల కోట్లకు పైగా కేటాయించడం ద్వారా ఇది నిజమైన రైతు ప్రభుత్వమని నిరూపించారని పుల్లారావు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుకు 6 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించారని తెలిపారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించే చర్యలు తీసుకున్నారని, రైతు నష్టపోతే రాష్ట్రం నష్టపోతుందని ఆయన అన్నారు. ఎ÷ఖసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి రూ.91 వేల కోట్లు కేటాయించారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 'తల్లికి వందనం' పథకం ద్వారా విద్యార్థికి రూ.15 వేలు అందిస్తున్నామని చెప్పారు. అత్యధిక సామాజిక భద్రత పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రంగా ఆంధప్రదేశ్ నిలిచిందని అన్నారు. పరిశ్రమలు,


మిగతా 2వ పేజీలో..


# కృత్రిమ మేధ కళ్లద్దాలు

### ఐఎ అద్దాలతో దర్శనమిచ్చిన ప్రధాని మోడీ

**ముంబై,ఫిబ్రవరి17 చట్టం న్యూస్** : భారత్ ఆతిథ్యమిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో-2026, సమిట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ సదస్సు జరుగుతోన్న వేళ మన స్టార్టప్ 'సర్వం ఏఐ' చేసిన ప్రకటన వార్తల్లో నిలిచింది. త్వరలో ఏఐ స్మార్ట్ గ్లాసెస్ తీసుకువస్తామని వెల్లడించింది. ఆ అద్దాలు ధరించిన ప్రధాని మోదీ ఫొటో ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారింది. కాగా...కృత్రిమ మేధ రంగంపై విస్తృతంగా చర్చించేందుకు, అత్యాధునిక ఆవిష్కరణలపై అవగాహన కల్పించే లక్ష్యంతో భారత్‌లో ఏఐ సమిట్ జరుగుతోంది. ఏఐ ప్రయాణంలో భారత్ ముందు వరుసలో నిలిచిందని, దాని పురోగతి.. లక్ష్యం, బాధ్యతలను ప్రతిబింబిస్తుందని ఇప్పటికే మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే. బెంగళూరు కేంద్రంగా 2023లో వివేక్ రాఘవన్, ప్రత్యూష్ కుమార్ ఈ సర్వం ఏఐని స్థాపించారు. గ్లాసెస్ గురించి ప్రత్యూష్ ఒక వీడియోను షేర్ చేశారు. ఆ గ్లాసెస్‌కు 'సర్వం కేజ్' అని పేరుపెట్టారు. ఆ తర్వాత మోదీ ఆ అద్దాలను ధరించిన ఫొటోను షేర్ చేశారు. 'వాటిని ధరించిన మొదటి వ్యక్తి ఎవరో తెలుసా..? ప్రధానమంత్రి' అని ప్రత్యూష్ తన పోస్టులో రాసుకొచ్చారు. అది ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో దిగిన చిత్రంగా తెలుస్తోంది. సర్వం కేజ్



కళ్లద్దాలను భారత్‌లోనే అభివృద్ధి చేశామని కుమార్ వెల్లడించారు. ఇది తొలి స్వదేశీ ఏఐ హార్డ్‌వేర్ అని పేర్కొన్నారు. 'ఇది యూజర్ రియల్ వరల్డ్‌లో చూసేవాటిని గమనిస్తుంది.. అర్థం చేసుకుంటుంది.. ప్రతిస్పందిస్తుంది.. క్యాప్చర్ చేస్తుంది'


మిగతా 2వ పేజీలో..


## గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

- నాణ్యమైన విద్యాసంస్థలకు నెలవుగా నగరం
- జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు
- రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం
- బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సిఎం రేవంత్



**హైదరాబాద్,ఫిబ్రవరి17** : హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు.హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..


మిగతా 2వ పేజీలో..


## మండలిలో డిజిటల్ అటెండెన్స్ ఎందుకు పెట్టలేదు ?

### కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇంకా అబద్దాల ప్రచారమేనా

### మీడియా పాయింట్ వద్ద విపక్షనేత బొత్స ఆగ్రహం



అమరావతి,ఫిబ్రవరి17 **చట్టం న్యూస్** : శాసనసభలో డిజిటల్ అటెండెన్స్ వ్యవస్థను అమలు చేసిన ప్రభుత్వం, అదే విధానాన్ని శాసనమండలిలో ఎందుకు అమలు చేయడంలేదని విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. మండలి మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక, దేవదేవుడి ప్రసాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనవసర ఆరోపణలు చేశారని బొత్స ఆరోపించారు. పందికొవ్వు, జంతువుల కొవ్వు కలిపారని ప్రచారం చేయడం బాధాకరమన్నారు. వాస్తవాలు తేలాలని సుప్రీంకోర్టు సిట్ నియమించిందని, దర్యాప్తులో కొన్ని ఆశ్చర్యకర విషయాలు బయటకు వస్తున్నాయని చెప్పారు. ప్రజలు జీర్ణించుకోలేని నిజాలు వెలుగులోకి వస్తున్నాయని వ్యాఖ్యానించారు.కల్తీ నెయ్యి సరఫరా చేస్తున్నారనే కారణంతో ఇందాపూర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారని, ఇప్పుడు

## అసెంబ్లీకి హాజరుకావడం ఎమ్మెల్యేల విధి

### అలా రానివారిని రీకాల్ చేయాల్సిందే

### ఎపి స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**అమరావతి,ఫిబ్రవరి17 చట్టం న్యూస్** : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.. అసెంబ్లీ లాబీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చిట్‌చాట్ చేశారు. అయితే, విధులు సక్రమంగా నిర్వర్తించని ఎమ్మెల్యేలను ప్రజలు రీకాల్ చేయాలంటూ పిలుపునిచ్చారు.. అసెంబ్లీకి హాజరుకావడం ఎమ్మెల్యేల విధి అని స్పష్టం చేశారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. కొందరు సభ్యులు సభకు హాజరుకాకుండానే జీతాభత్యాలు తీసుకుంటున్నారని.. సభకు


మిగతా 2వ పేజీలో..




## తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

- 72 కిలోల కేక్ కట్ చేసిన పార్టీ నేతలు
- తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలు, డాక్యుమెంటరీ విడుదల
- కెసిఆర్ మళ్లీ సిఎం అవుతారన్న మాజీమంత్రి తలసాని
- ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత అన్న కెటిఆర్




హైదరాబాద్,ఫిబ్రవరి17 **చట్టం న్యూస్** : బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు


మిగతా 2వ పేజీలో..


## ధవలేశరం కొత్త గేట్లకు 150 కోట్లు విడుదల

### జలవనరుల శాఖమంత్రి రామానాయుడు వెల్లడి

అమరావతి,ఫిబ్రవరి17 **చట్టం న్యూస్** : ధవలేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ గేట్ల దుస్థితిపై ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కీలక ప్రకటన చేశారు. నాడు బ్యారేజ్‌కు నిధులు ఇచ్చిన చంద్రబాబే.. మళ్లీ నేడు ధవలేశ్వరం బ్యారేజ్ కొత్త గేట్ల ఏర్పాటుకు రూ.150 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా పాడైపోయిన గేట్లను తొలగించి కొత్త గేట్లను అమర్చ నున్నట్టు వెల్లడించారు. బ్యారేజ్‌లోని 117 గేట్లను తొలగించి వాటి స్థానంలో అధునాతనమైన కొత్త గేట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ పనుల ద్వారా గోదావరి జలాలు సమర్ధవంతంగా నిల్వ ఉండి, డెల్టా ప్రాంత రైతులకు సాగునీటి సమస్యలు తగ్గుతాయని ఆయన తెలిపారు. ఈ సీజన్‌లోనే అన్ని పనులు పూర్తి చేసి, కొత్త గేట్లను పూర్తి స్థాయిలో అమర్చనున్నట్లు మంత్రి రామానాయుడు ప్రకటించారు. టెండర్లు, ఇతర చర్యలు వేగంగా పూర్తి చేసి త్వరితగతంగానే కొత్త గేట్లను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గతంలో 2014-19లో ధవలేశ్వరం గేట్లు ప్రమాదకరంగా ఉన్నాయని.. టీడీపీ ప్రభుత్వంలో 58 కొత్త గేట్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి గుర్తుచేశారు. తిరిగి ఇప్పుడు మిగిలిన 117 గేట్లను కూడా కొత్తవి


మిగతా 2వ పేజీలో..

## ప్రత్యూష కేసులో సిద్దార్థరెడ్డికి చుక్కెదురు

**మొదటి పేజీ తరువాయి..**

ప్రత్యూష మరుసటి రోజు మరణించగా.. సిద్దార్థ రెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు. ఇది ఆత్మహత్యాయత్నమా లేక ఆత్మహత్యకు ప్రేరేపించడమా అనే దానిపై వివాదం చెలరేగింది. ఇది హత్యే అని ప్రత్యూష తల్లి సరోజినీ దేవి ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు తర్వాత సిద్దార్థ రెడ్డిపై సెక్షన్ 306 కింద కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో 2004లో సిద్దార్థ రెడ్డికి సెషన్స్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. 2011లో హైకోర్టు.. ఈ శిక్షను రెండేళ్లకు తగ్గించి, రూ.50,000 జరిమానా విధించింది. ఈ తీర్పుపై సిద్దార్థ రెడ్డి, ప్రత్యూష తల్లి ఇద్దరూ 2012లో సుప్రీం కోర్టులో అప్పీల్ చేశారు.

హైకోర్టు విధించిన జైలుశిక్షను సవాలు చేస్తూ నిందితుడు సిద్దార్థరెడ్డి, అతడికి శిక్ష పెంచాలంటూ నటి ప్రత్యూష తల్లి సరోజిని సుప్రీం కోర్టును ఆశ్రయించారు. 2025 నవంబర్‌లో వాదనలు విన్న సుప్రీంకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు తుది తీర్పు ఇచ్చింది. సిద్దార్థ రెడ్డి పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం.. హైకోర్టు శిక్షను సమర్థించింది.

## గంజాయి అదుపునకు కఠిన చర్యలు

**మొదటి పేజీ తరువాయి..**

ప్రభుత్వంలో నియంత్రణ లేకుండా పోయిందని హోంమంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గంజాయి రవాణా, సాగుపై కఠిన చర్యలు చేపట్టిందని వివరించారు. ఈగల్ విభాగాన్ని ఏర్పాటు చేసి గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేసినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 35 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి గంజాయి రవాణాను అరికట్టామని తెలిపారు. గంజాయి సాగు, రవాణాపై నిరంతర నిఘా పెట్టామన్నారు. 47 ప్రాంతాల్లో డ్రోన్‌ల ద్వారా నిఘా చేసి, అక్రమ సాగును గుర్తించి ధ్వంసం చేస్తున్నామని వివరించారు. గంజాయి తరలించే వారిపై 1,400కు పైగా కేసులు నమోదు చేశామని మంత్రి తెలిపారు. గంజాయి వల్ల కలిగే దుష్ఫలితాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. పొరుగు రాష్ట్రాల పోలీసు యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఇకపోతే అసెంబ్లీ ఆడియో సమస్య కారణంగా సమావేశాలు గంట ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. బడ్జెట్ రోజు సమస్య తలెత్తడంతో ఆ రోజు సరి చేశారు అధికారులు. అయితే, మళ్ళీ అదే సమస్య తలెత్తడంతో అసెంబ్లీ సాంకేతిక సిబ్బంది సరి చేసే ప్రయత్నం చేశారు. గంట సమయం పడుతుందని స్పీకర్ కార్యాలయానికి సిబ్బంది తెలియజేశారు. దీంతో సభను గంట పాటు వాయిదా వేస్తున్నట్టు డిప్యూటీ స్పీకర్ ప్రకటించారు.

## రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేలా బడ్జెట్

**మొదటి పేజీ తరువాయి..**

ఐటీ కంపెనీలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నారని తెలిపారు. దేశంలో అత్యధిక పెట్టుబడులు సాధించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పారు. విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా బ్జడెట్ రూపొందించారన్నారు. అప్పుల చీకట్లో ఆశాదీపంగా వెలిగిన బ్జడెట్ ఇదని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.

## కృత్రిమ మేధ కళ్లద్దాలు

**మొదటి పేజీ తరువాయి..**

అని వాటి పనితీరు గురించి వివరించారు. త్వరలో వాటికి చాట్ ఫీచర్‌ను కూడా తీసువస్తామని చెప్పారు. ఏఐ గ్లాసెస్‌ను తమ అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్ చేసుకోవచ్చు. మేలో ఈ ప్రొడక్ట్ మార్కెట్‌లోకి రానుంది.ప్రపంచవ్యాప్తంగా ఈ స్మార్ట్ గ్లాసెస్ పై ఆసక్తి పెరుగుతోంది. మెటా ఇప్పటికే 'రేబ్యాన్ మెటా' పేరిట గ్లాసెస్‌ను లాంచ్ చేసింది. 2025లో 7మిలియన్ల గ్లాసెస్‌ను విక్రయించింది. త్వరలో యాపిల్ సంస్థ కూడా ఈ తరహా గ్లాసెస్‌ను తీసుకురానుంది. భారత వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఏఐ నమూనాలపై పనిచేస్తోన్న సంస్థల్లో సర్వం కూడా ఒకటి. ఈ సంస్థ ఇప్పటికే సర్వం అక్షర్ , సర్వం స్టూడియో సారస్ వీ3 ని తీసుకువచ్చింది.

## మండలిలో డిజిటల్ అటెండెన్స్ ఎందుకు పెట్టలేదు ?

**మొదటి పేజీ తరువాయి..**

అదే సంస్థ రూ.680కు నెయ్యి సరఫరా చేస్తోందని తెలిపారు. ఇందాపూర్ సంస్థకు హెరిటేజ్ ఫుడ్స్ సంబంధం ఉందని, ఇవన్నీ తాము సృష్టించిన ఆరోపణలు కాదని ? సంబంధిత సంస్థలే వెల్లడించాయని అన్నారు. ఇందాపూర్‌ను అడ్డుపెట్టుకుని హెరిటేజ్ దోపిడీకి ఎ÷-లాన్ చేసిందని, దేవుడి పేరుతో రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేశారని ఆరోపించారు. సభలో ఇందాపూర్ అంశంపై చర్చకు ఎందుకు అనుమతించలేదని ప్రశ్నించారు. టాయిలెట్లలో వాడే కెమికల్స్ లడ్డూలో కలిపారని సీఎం మాట్లాడటం దురదృష్టకరమన్నారు. చంద్రబాబు అధికార దాహంతో ఏ స్థాయికైనా వెళ్తారని విమర్శించారు. ఆయన దోపిడీపై ఎంతవరకైనా పోరాడుతామని స్పష్టం చేశారు.ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో బిల్ గేట్స్ పేరు కేంద్రం తొలగించిందనే వార్తలపై రెండు మూడు రోజుల్లో స్పష్టత వస్తుందని, ఆ తర్వాత స్పందిస్తామని తెలిపారు. ఒకవేళ కేంద్రం ఆయన పేరును పక్కన పెట్టి ఉంటే, అదే సమయంలో ఏపీకి ఆహ్వానించడం సబబు కాదన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఇంటింటికీ వైద్యం అందించామని, ఈ ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవిస్తామని, రాజ్యాంగబద్ధమైన చర్యలు తీసుకోవాలంటే తీసుకోవచ్చని పేర్కొన్నారు. మొత్తానికి, అసెంబ్లీలో అమలు చేస్తున్న డిజిటల్ అటెండెన్స్ విధానాన్ని మండలిలో కూడా అమలు చేయాలని బొత్స సత్యనారాయణ గట్టిగా డిమాండ్ చేశారు.

## ధవలేశరం కొత్త గేట్లకు 150 కోట్లు విడుదల

**మొదటి పేజీ తరువాయి..**

ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2019-24 మధ్య కాలంలో ధవలేశ్వరం గేట్లు ప్రమాదకరంగా ఉన్నాయని సీడబ్ల్యూసీ హెచ్చరించినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.

## అసెంబ్లీకి హాజరుకావడం ఎమ్మెల్యేల విధి

**మొదటి పేజీ తరువాయి..**

హాజరుకాని సభ్యులకు జీతం కట్ చేయాలి కదా? అని ప్రశ్నించారు.. ఈ అంశాలన్నీ జాతీయ స్థాయిలో చర్చ చేపట్టామని? ఈ నిబంధన దాదాపు 8 దేశాల్లో అమల్లో ఉందన్నారు. ఇక, అసెంబ్లీలో నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ అటెండెన్స్ బాగా పని చేస్తోందన్నారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. కాగా, తమకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలనే ప్రధాన డిమాండ్‌తో అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. మొక్కుబడిగా.. అసెంబ్లీ ప్రారంభమైన తొలిరోజు హాజరై.. ఆ తర్వాత సమావేశాలకు దూరంగా ఉంటున్నారు.. మండలికి హాజరైన శాసన సభకు మాత్రం హాజరుకాకపోడంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు పలు సందర్భాల్లో ఎమ్మెల్యేల హాజరు విషయంపై చంలన వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే..

## బూరుగుపల్లి గ్రామంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**బోయిన్ పల్లి మండలం/ ఫిబ్రవరి 17 ,(చట్టం న్యూస్) :** బోయిన్ పల్లి మండలం లోని బూరుగుపల్లి గ్రామంలో తెలంగాణ తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ముద్దం రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన మహోన్నతమైన వ్యక్తి కెసిఆర్ అని కొనియాడారు. వారు భవిష్యత్తులో మళ్లీ ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

**మొదటి పేజీ తరువాయి..**

మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా హాజరయ్యారు. కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటెర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి ÷టైర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి'గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. ఎవరైతే స్వాతంత్య్రం తెచ్చిండో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకుంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరోగా ఉంటారు. కానీ నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో, అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. కేసీఆర్ జన్మదిన సందర్భంగా నేను చెప్తా ఉన్నా తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అందుకే నీకంటే ఇవాళ తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు తెలుసనన్నారు.

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

**మొదటి పేజీ తరువాయి..**

ముందస్తు విజన్, పాలసీతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో-వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఏఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామని చెప్పారు.ఇక్కడ పెట్టుబడులు పెట్టండి,మీ ఉఅఅలను స్థాపించండి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండని కోరారు. మాలిక్యూల్స్ , ఔషధాలను డిజైన్ చేయండి , క్లినికల్ అనలిటిక్స్‌ను నడపండి, ఏఐ ఎ÷-లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయండి, డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండని వెల్లడించారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం రేవంత్ తెలిపారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుండి ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ సిద్ధంగా ఉంది. తెలంగాణ అంటే వ్యాపారం.. తెలంగాణ ఎదుగుతోంది.. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములుకండి.. అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

# ఎస్సారార్ కళాశాలలో ప్రవేశాలకు అధ్యాపకుల ప్రచారం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా /ఫిబ్రవరి 17 ,( చట్టం బ్యూరో) :**



ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) అధ్యాపకులు 2026-27 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా సైన్స్ వింగ్ జూనియర్ కళాశాల కరీంనగర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల మానకొండూరు, తెలంగాణ మోడల్ కళాశాల శంకరపట్నం, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ దేవంపల్లి మొదలగు జూనియర్ కళాశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులకు ఎస్.ఆర్.ఆర్ కళాశాల లో ఉన్న కోర్సుల వివరాలు మరియు విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులతో సమావేశమై ఎస్ఆర్ఆర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకునే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని కోరడం జరిగింది. అధ్యాపకులు ఎం.వెంకటేశ్వర్లు, జి.రాజేందర్, డాక్టర్ ఎ.చంద్రశేఖర్, ఎ.రాంకిషన్, ఐ.గోపి, డాక్టర్ ఎం.అర్చన, డాక్టర్ కె.సునీత, డాక్టర్ ఎ.రాజశ్రీ, డాక్టర్ ఎండి.తాహెర్ హుస్సేన్, ఎం.శిరీష, బి.నర్మదలు అడ్మిషన్ల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ లు పి.నితిన్, టి.రాజయ్య, అడ్మిషన్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కె.సురేందర్ రెడ్డి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.రామకృష్ణ ప్రచారానికి వెళ్ళిన అధ్యాపకులకు అభినందనలు తెలియజేయడం జరిగింది.

# పలు కుటుంబాలను పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్





- **ఇరు కుటుంబాలకు 4500 ఆర్థిక సహాయం,1 క్వింటా బియ్యం అందజేత**
- **సమ్మిగౌడ్ సేవలు అభినందనీయం - పీసీసీ సభ్యులు దస్రు నాయక్**
- **యువత కు ఆదర్శం సమ్మిగౌడ్ - సర్పంచ్ సూరయ్య**

**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్ కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన యూత్ సభ్యులు జినుకల శ్రవణ్ తాత జినుకుల సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, అదేవిధంగా అదే గ్రామానికి చెందిన నడిగడ్డ వెంకటయ్య గుండెపోటుతో మరణించగా ఇరు కుటుంబాలను మంగళవారం గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం జినుకుల సోమయ్య కుటుంబానికి రూ.2500 ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం, అదేవిధంగా వెంకటయ్య కుటుంబానికి రూ.2000 ఆర్థిక సహాయం తో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దసరా నాయక్ మాట్లాడుతూ.మా గ్రామంలో ఏ కుటుంబం ఆపదలో ఉన్న విషయం తెలియజేయగానే వెంటనే స్పందించి వారికి ఆర్థిక సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నందుకు సమ్మయ్య గౌడ్ కి మా తరపున మా గ్రామం తరపున వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఇలాంటి వ్యక్తి ప్రజలకు అందుబాటులో ఉండి తాను చేస్తున్న సేవలు మరువలేనివని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎదరబోయిన సూరయ్య,కొండపల్లి రాకేష్ రెడ్డి, యాకాంబరం,పుట్ట ప్రభాకర్ గౌడ్,చీకటి ప్రశాంత్ గౌడ్,మహేష్, సురేష్,రాజేష్,శ్రావణ్, వెంకన్న,యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మనది వేడుకలు

**ఎండపల్లి, ఫిబ్రవరి 17 చట్టం.:** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రములో తాసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం రోజున ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కాల్వ కుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కాట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు సింహాచలం జగన్ మాట్లాడుతూ రాష్ట్రం కోసం హామర నిరాహార దీక్ష చేపట్టినటువంటి మొట్ట మొదటి గణుడు కేసీఆర్ అని తెలిపారు. అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీల నిర్వహించడంలో విఫలంమైందని ప్రభుత్వం మీద ప్రజల్లో వ్యతిరేకత పుట్టింది మళ్ళీ రానున్న రోజుల్లో




బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ఎండపల్లి సర్పంచ్ మరం జెలెందర్ రెడ్డి,జగత్,చందు,రవి,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

# స్ఫూర్తిగా నిలవాలి.. ఉన్నత స్థానాలకు ఎదగాలి





- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- మర్రిమడ్ల ఈఎంఆర్ఎస్ లో ఇంచార్జి కలెక్టర్ పరిశీలన

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ ఫిబ్రవరి 16,( చట్టం బ్యూరో) :** ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని.. ఉన్నత స్థానాలకు ఎదిగి తమ ప్రాంతంలోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్)లో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. సీబీఎస్ఈ విధానంలో పదో తరగతి మ్యాథ్స్ పరీక్షలు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైబ్రరీ పరిశీలించారు. స్కిల్ ఇండియా లో భాగంగా నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కింద విద్యాలయంలో రిటైల్ ల్యాబ్ లో విద్యార్థులు శిక్షణ పొందుతుండగా, ఇంచార్జి కలెక్టర్ వారితో మాట్లాడారు.

వ్యాపారంలో మెలకువలు, వివిధ అంశాల్లో విద్యార్థులు పొందిన అనుభవాన్ని వివరించారు. అనంతరం 9వ తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు. అన్ని సబ్జెక్టులకు సంబందించిన సెలబస్ పూర్తి అయిందా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల పాఠాలు మరోసారి చదివి వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ తరగతిలోని అంశాలు పై తరగతుల్లో ఇంకా వివరంగా ఉంటాయని తెలిపారు. ఇప్పుడే ప్రతి సబ్జెక్టు, పాఠాలపై మంచి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ విద్యాలయంలో చదివేందుకు వచ్చిన మంచి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివిధ వృత్తులు, ఆర్మీ, ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఇంచార్జి కలెక్టర్ ఆకాంక్షించారు.

**మధ్యాహ్న భోజనం తయారీ పరిశీలన**

విద్యాలయంలో మధ్యాహ్న భోజనం తయారీని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం సిద్ధం చేసిన ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, పప్పులు, ఇతర పదార్థాల నాణ్యతా, గడువు తేదీని పరిశీలించారు. కిచెన్, స్టోర్ రూం నిర్వహణపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

కార్యక్రమంలో ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ రామ్ సూరత్ యాదవ్, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ, పీఆర్, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ యూనియన్ 2026 డైరీని ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్







**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 17 :** హైదరాబాద్: టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా శాఖ రూపొందించిన 2026 నూతన సంవత్సర డైరీని మంగళవారం హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల కేంద్ర సంఘ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. టీఎన్జీఓస్' కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎమ్. హుస్సేనీ ముజీబ్ ఈ డైరీని విడుదల చేశారు.

ఉద్యోగుల స్ఫూర్తికి ఖమ్మం కేరాఫ్ అడ్రస్: మారం జగదీశ్వర్

ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, ఉద్యోగులకు నిత్యం ఉపయోగపడే సమాచారంతో డైరీని అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన ఖమ్మం జిల్లా కార్యవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు. కేంద్ర సంఘం ఇచ్చే ప్రతి పిలుపును ఖమ్మం జిల్లా ఉద్యోగులు అంకితభావంతో విజయవంతం చేస్తారని కొనియాడారు. జిల్లాలోని ప్రతి ఉద్యోగికి ఈ డైరీ అందేలా చూడాలని ఆయన సూచించారు.

**ముఖ్య అతిథులు మరియు పాల్గొన్న నాయకులు:**

ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాకి సంబంధించి రాష్ట్ర కార్యదర్శి జెడ్ . ఎస్.జైపాల్ మరియు ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్ తమ కార్యవర్గం తో కలిసి పాల్గొన్నారు. ఖమ్మం ఉద్యోగుల పోరాట పటిమను, ఐక్యతను ప్రధాన కార్యదర్శి ముజీబ్ ఈ సందర్భంగా ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో ఇంకా పాల్గొన్న వారు:

ముత్యాల సత్యనారాయణ గౌడ్ (కేంద్ర సంఘ కోశాధికారి)

కస్తూరి వెంకటేశ్వర్లు (అసోసియేట్ అధ్యక్షులు)

జైపాల్ (కేంద్ర సంఘ కార్యదర్శి)ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు, ఫోరం ప్రతినిధులు మరియు మహిళా విభాగం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చైర్మన్ పీఠం కైవసం చేసుకున్న కాంగ్రెస్...

- సమాన బలం.. తలపడ్డ రాజకీయ సమీకరణలు...
- లక్కీడ్రా ద్వారా నిర్ణయించిన అధికారులు...
- చైర్మన్ గా తూనాం శ్రావణ్, వైస్ చైర్మన్ గా సోమ రజిని రాజశేఖర్.

**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్, ఫిబ్రవరి 17 (చట్టం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు మున్సిపాలిటీలో చైర్మన్ ఎన్నిక రాజకీయ ఉత్కంఠ నడుమ అనూహ్య మలుపు తిరిగి లక్కీ డ్రా ద్వారా నిర్ణయమైంది. మొత్తం 16 వార్డులు ఉన్న ఈ మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో ఒకవైపు ప్రధాన ప్రాంతీయ పార్టీ 9 వార్డులు గెలుచుకోగా, మరోవైపు నేషనల్ కాంగ్రెస్ పార్టీ 7 వార్డులను దక్కించుకుని పోటీలో నిలిచింది. అయితే ఎక్స్‌ఆఫిషియో ఓట్లు కీలకంగా మారి రెండు ఓట్లు కాంగ్రెస్ వైపు చేరడంతో ఇరు పక్షాల బలం సమానంగా నిలిచింది. సంఖ్యాబలం తేల్చలేని పరిస్థితి ఏర్పడడంతో ఎన్నికల



అధికారులు చట్టపరమైన నిబంధనల ప్రకారం లక్కీ డ్రా విధానాన్ని అమలు చేశారు. దీంతో పారదర్శకంగా నిర్వహించిన డ్రాలో రెండో వార్డు అభ్యర్థి తూణం శ్రావణ్ పేరు రావడంతో ఆయన మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికై పీఠాన్ని కైవసం చేసుకోగా, వైస్ చైర్మన్‌గా సోమ రజిని రాజశేఖర్ ఎంపికయ్యారు. డ్రా ఫలితం వెలువడిన వెంటనే పట్టణంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఫలితంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రత్యర్థి శ్రేణులు నిరసనలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం రావడంతో ఉద్రిక్తత నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ధర్నాలు, రాస్తారోకోలు జరిగే అవకాశం ఉందన్న ప్రచారం స్థానికంగా చర్చనీయాంశమవుతుండగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండి మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు. సమాన బలం, ఎక్స్‌ఆఫిషియో ఓట్ల ప్రభావం, చివరికి అదృష్టం నిర్ణయించిన ఫలితం---ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీస్తూ మున్సిపల్ పాలనలో కొత్త రాజకీయ సమీకరణాలకు నాంది పలికిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పేద కుటుంబానికి 'యలమందల' ఆపన్నహస్తం

- నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, 25కిలోల బియ్యం, 2వేలు నగదు
- పేదలకు యలమందల జగదీష్ సేవలు ఆదర్శప్రాయం





**ఖమ్మం, బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 17 :** ఆపదలో ఉన్న ఓ పేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, బియ్యం, ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్న మంచి మనసున్న నాయకులు, నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్. ఖమ్మం అర్బన్ మండలం, కైకొండాయిగూడెం, 1వ డివిజన్ కు చెందిన ఆంగోత్ భద్రు అంధుడు. అతనికి ప్రమాదం జరిగి కాలు ఇంపెక్షన్ తో నడవలేని పరిస్థితిలో కుటుంబ భారంతో ఉన్నాడు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు. కుటుంబం గడవడమే కష్టంగా ఉంది. భద్రు కుటుంబ పరిస్థితిని గమనించిన నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మానవత్వంతో మంగళవారం ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా నెలకు సరిపోయే నిత్యావసర వస్తువులు, 25కిలోల బియ్యంతో పాటు 2వేల రూపాయల నగదు ఇవ్వడం జరిగింది. పేద కుటుంబాన్ని ఆదుకున్న విషయం గ్రామమంతా చర్చిని అంశంగా మారింది. మానవత్వం ఇంకా బ్రతికే ఉంది. మంచి మనసులు మన మధ్యనే ఉన్నారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. కనీసం బంధువులు కూడా ఇటువంటి సహాయాన్ని అందించరని బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. పేద కుటుంబానికి సాయం అందించిన యలమందల జగదీష్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, లాంబాడీ హక్కుల పోరాట సమితి భద్రు నాయక్, నూర్ భాషా జిల్లా ప్రధాన కార్యదర్శి మీరా, నూర్ భాషా అధికార ప్రతినిధి అన్వర్ పాషా, ఆంగోతు కిషోర్, తేజావత్ రాంకోటి, వీరస్వామి, పుల్లయ్య, శ్రీనివాస్, ఉబ్బనపల్లి రాము, తేజావత్ రమేష్, మహిళలు, గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టర్ హరిప్రసాద్ కు అంతర్జాతీయ పురస్కారం ;



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 16 ,( చట్టం బ్యూరో ) ;** ఇంటర్నేషనల్ వేదిక్ ఆఫ్ ఆస్ట్రోలోజీ ఫెడరేషన్ ఎల్ ఎల్ సి అమెరికా వారు గురు వారం. (తమిళనాడు) చెన్నై లో నిర్వహిశీచి న కార్యక్రమము లో, తెలంగాణ , కరీంనగర్ జిల్లా కేంద్రం, తీగలగుట్ట పల్లిలో నివాసం ఉంటున్న ప్రముఖ జ్యోతిష్య వైజ్ఞానికులు, జ్యోతిర్ వాస్తు కేసరి అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ డాక్టర్ బరిబద్దల హరిప్రసాద్ కు ప్రత్యేక ఆహ్వానితులుగా, అంతర్జాతీయ స్థాయి గౌరవం లభించింది. జ్యోతిష్య శాస్త్ర రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలకు గాను

"గ్లోబల్ ఐకాన్ ఆఫ్ ఆస్ట్రో సైన్స్ అవార్డు"లికు ఎంపికయ్యరు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని 2026 ఫిబ్రవరి 17వ తేదీ.గురు వారం న మహాబలిపురంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అందుకున్నారు . కరీంనగర్ జిల్లా ఖ్యాతి, అంతర్జాతీయంగా మరింత విస్తరించిందని. అవార్డు పొందిన హరిప్రసాద్ అన్నారు. ఈ అవార్డు తీసుకున్న డాక్టర్ హరిప్రసాద్ కు స్థానికులు, మిత్రులు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు.

# ప్రయాణ ప్రాంగణం..ఉన్నా లేనట్టే

**ఇబ్బందుల్లో ప్రయాణికులు**





**కొడిమ్యాల, ఫిబ్రవరి 17(చట్టం) :** మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారి క్రమేణా శిథిలావస్థలోకి చేరుకుంటుంది. మండల కేంద్రం నుండి సుమారు వేయి మంది ప్రయాణికులు నిత్యం వేములవాడ, జగిత్యాల, కరీంనగర్ వైపు వారి అవసరాల నిమిత్తం బస్సుల్లో ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. బస్సు వచ్చే వరకూ ప్రయాణ ప్రాంగణం ముందు ఉన్న ఒకే ఒక చెట్టే ఈ ప్రయాణికులను ఎండా, వాన భారీ నుండి కాపాడుతూ వారికి ఆధారంగా మారింది. ఆ చెట్టు క్రింద ఉన్న రెండు బెంచీల పై కొందరు కూర్చోగా మిగతా ప్రయాణికులకు నిలబడడం తప్పదు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి ఏండ్లుగా నిరుపయోగంగా ఉన్న ఈ ప్రయాణ ప్రాంగణంపై తగు నిర్ణయం తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.


# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు ;



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 16,( చట్టం బ్యూరో) :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినం సందర్భంగా నీలోజిపల్లి గ్రామంలోనీ రామాలయం ఆలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య బిఆర్ఎస్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో నీలోజిపల్లి గ్రామంలో ఆలయ ఆవరణలో మొక్కను సర్పంచ్ అను ముల భాస్కర్ నాటారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ అధినేత గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినం పురస్కరించుకొని మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరిత హారం చేపట్టి పచ్చని వాతావరణాన్ని తీసుకువచ్చారు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకునికి మరొక్క సారి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌గా దొడ్డ కిరణ్ మిత్ర

**వైస్ చైర్మన్ గా పెండ్యాల రాజు**





**భద్రాద్రి కొత్తగూడెం (బ్యూరో చట్టం) న్యూస్ పిబ్రవరి 17 :** ఇల్లందు మున్సిపల్ చైర్మన్ గా దొడ్డ కిరణ్ మిత్ర..(రెండవ వార్డ్ కౌన్సిలర్).వైస్ చైర్మన్ గా పెండ్యాల రాజు (17వ వార్డు కౌన్సిలర్).. కౌన్సిలర్ 11 12 వంట లక్ష్మి ఈశ్వర్, రంప రమ్య జాన్సన్, వారికి ప్రమాణస్వీకారోత్సవ హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన కామేపల్లి మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య పత్తి అమాద్ మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య కొండాయిగూడెం మాజీ సొసైటీ చైర్మన్ ధనాకుల హనుమంతరావు కామేపల్లి మండలం మాజీ సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు గోవిందరాల ఉపసర్పంచ్ శివ తాళ్లగూడెం మాజీ పాలవర్గ సభ్యులు నల్లమోతు వెంకట నరసయ్య చింటూ హరి రాకేష్ పండు కిరణ్ శీను మరియు 12వ వార్డు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రాష్ట్ర స్థాయి కప్పుకు ఎంపికైన కోమటిపల్లి క్రీడాకారుడు.

**కబడ్డీ టోర్నీలో మెలకువలు నేర్పుతున్న పి.ఇ.టి. ఏల్పుగొండ మధు.**



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్ ఇనుగుర్తి :** సీఎం కప్పు సెకండ్ ఎడిషన్ మహబూబాద్ జిల్లా స్థాయి పోటీలు జరగగా పోటీలో పాల్గొన్న ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన బోళ్ళ పవన్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. కోమటిపల్లి పీ.ఇ.టి ఎల్పుగొండ మధుకర్ శిక్షణ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి నుండి క్రీడా మెలకువలు నేర్చుకొని రాష్ట్ర స్థాయికి ఎంపికవడం జరిగింది. కోమటిపల్లి గ్రామ విద్యార్థులను కబడ్డీ క్రీడాలో క్రమశిక్షణతో శిక్షణ నేర్పి ఎంతోమంది విద్యార్థులను రాష్ట్ర స్థాయి వరకు పంపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి. పీ.డి.ప్రణయ్ విద్యార్థిని అభినందిశీచారు.

# వన్యప్రాణులను కాపాడుకుందాం !

ఇటీవల పెద్దపులుల జనావాసాల్లోకి వచ్చి హడలెత్తించాయి. అడపాదడపా చిరుతలు వస్తూనే ఉన్నాయి. అక్కడక్కడా ఎలుగుబంట్లు దాడి చేస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అడవిపందులు, జింకలు పంటలపై దాడులు చేస్తున్నాయి. ఏనుగులు కూడా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఇకపోతే కోతుల దాడికి హద్దే లేకుండా పోయింది. ఇలా ఇవన్నీ జనావాసాల్లో ఎందుకు వస్తున్నాయో జనాలు ఆలోచించడంలేదు. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇవన్నీ ఇలా జనావాసాల మీద పడడానికి కారణం మనమే. అడవులను, కొండలను ధ్వంసం చేసిన పాపానికి భయాన్ని అనుభవిస్తున్నాం. ఇప్పటికీ ఈ విధ్వంసం ఆగడం లేదు. ఆపాలన్న ఆలోచన రావడం లేదు. మనమే ప్రకృతిని ఇలా విధ్వంసం చేస్తూ పోతే ఇకముందు తరాలు ఇంతకు మించి దారుణాలు ఎదదుర్కోక తప్పదు. వానరాలు ఊళ్లమీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన గడప వరకూ వచ్చేస్తున్నాయి. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం? మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల క్షీణతకు దారితీస్తోంది. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ సమతుల్యత లోపిస్తోంది.

వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా అధికారులకు తెలియజేసే ప్రయత్నాలు రావాలి. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం?అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి. అడవులను నరికివేయడం,ఖనిజాల వెలికితీత పేరుతో కొండలను ధ్వంసం చేయడం వల్ల జరుగుతున్న దుష్పరిణామం ఇది. సహజవనరులను దోచుకోవడానికి అటవీ భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ ఫలితం అని గుర్తించాలి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అ వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అటవీప్రాంతం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు.

మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి మనందరి ఆస్తి కాదు'. కానీ మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. ఇటీవల తెలంగాణ,తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు కొన్ని రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి పులి తదితర జంతుజాలం వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఒక చెట్టు పడిపోతే పది చెట్లను నాటడం అలవాటు చేయాలి. ఇప్పుడు దేశానికి కావాల్సింది అటవీ సంరక్షణ, ప్రకృతి విధ్వంసం ఆపడం. అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం అన్నది ఉద్యమంగా సాగాలి. ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడుకోవడం ద్వారా మనలను మనం రక్షించుకోవాలి. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు. బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. అప్పుడే వన్యప్రాణులకు రక్షణ ఉంటుంది.

## సంచలనం రేపిన మదనపల్లి ఘటన

**బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడిన హోంమంత్రి**

**కారకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

అమరావతి,ఫిబ్రవరి17 : మదనపల్లిలో జరిగిన దారుణ ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన చాలా బాధాకరమని పేర్కొంటూ, బాధితురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడినట్లు వెల్లడించారు. ఘటనకు సంబంధించి ముందుగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియాలో తనను ట్యాగ్ చేశారని అనిత తెలిపారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నట్లు చెప్పారు. ప్రాథమిక విచారణలో ముద్దాయి డ్రగ్స్ లేదా గంజాయి సేవించలేదని, అయితే మితిమీరిన మద్యం సేవించినట్లు గుర్తించామని వెల్లడించారు. మొదట బాలిక అదృశ్యమై ఉండవచ్చని అనుకున్నామని, కానీ స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు విచారణ చేపట్టి బాలిక మృతదేహాన్ని ఆమె ఇంటి ఎదురుగా గుర్తించారని తెలిపారు. నిందితుడిని తమకు అప్పగించాలని స్థానికులు ఆందోళనకు దిగారని హోంమంత్రి చెప్పారు. అయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉండటంతో, విచారణకు ఆటంకం కలగకుండా బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టంకి తరలించారు. అలాగే నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అతడు బెయిల్‌పై బయటకు రాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇటువంటి ఘటనలపై తమ ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరిస్తోందని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. కాగా, మదనపల్లిలో చిన్నారి హత్య కేసు ఉద్రిక్తతకు దారి తీసింది. చిన్నారి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తీసుకెళ్లేందుకు పోలీసులు చేస్తున్న ప్రయత్నాలను స్థానికులు అడ్డుకుంటూ ఆందోళనకు

దిగారు. నిందితుడిని తమకు అప్పగించాలని, లేకపోతే ఎన్‌కౌంటర్ చేయాలంటూ జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ఎస్పీ సహా ఇతర పోలీసు అధికారులు స్థానికులతో చర్చలు జరిపారు.. ఆందోళన కారణంగా చెన్నై?ముంబై జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని కచ్చితంగా కేసులో నిందితుడికి శిక్ష పడేలా చేస్తామంటూ ఎస్పీ విశ్వనాథ్ స్థానికులకు వివరించే ప్రయత్నం చేస్తున్న స్థానికులు ఆందోళన విరమించక పోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

## పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

**వ్యక్తి గురించి తెలుసుకోకుండా మోసపోతే ఎలా**

**కేసు విచారణ సందర్భంగా సుప్రీం హితోక్తులు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ):నేటి కాలంలో సోషల్ మీడియా, మ్యాట్రిమోనీ సైట్ల ద్వారా పరిచయాలు పెరిగి మోసపోతున్న ఘటనలు ఎక్కువవుతున్న నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వివాహానికి ముందు ఏర్పరచుకునే శారీరక సంబంధాల విషయంలో యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ఒక వ్యక్తి గురించి పూర్తిగా తెలియకుండా లైంగిక సంబంధంలోకి వెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ధర్మాసనం, పెళ్లికి ముందు ఎవరినీ సులభంగా నమ్మకూడదని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలు చేయడానికి కారణమైన కేసు వివరాల్లోకి వెళితే.. 2022లో ఒక మ్యాట్రిమోనీ సైట్ ద్వారా ఒక యువతికి ఓ యువకుడు పరిచయమయ్యాడు. తాను పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించి, పలుమార్లు శారీరక సంబంధం పెట్టుకున్నాడు. అయితే, సదరు యువకుడికి అప్పటికే రెండు పెళ్లిళ్లు అయ్యాయని బాధితురాలికి ఆలస్యంగా తెలిసింది. దీనిపై ఆమె నిలదీయగా, తమకు సంబంధించిన ప్రైవేట్ వీడియోలను బయటపెడతానని అతడు బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు అతనిపై అత్యాచారం కేసు నమోదు చేశారు.

ఈ కేసులో నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ఒకరి గురించి పూర్తి సమాచారం లేకుండా అంతటి సాన్నిహిత్యం ఏర్పరచుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. పెళ్లి పేరుతో జరిగే ఇలాంటి

# వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్

**పది మున్సిపాలిటీల్లో హస్తం హవా**

**అన్నింటా కాంగ్రెస్ చైర్మన్ల ఎన్నిక**

వరంగల్,ఫిబ్రవరి17 : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొత్తం 12 మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. ఆ జాబితాలోని 10 మున్సిపాలిటీలలో ఆ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వచ్చింది. ఇక హంగ్ ఏర్పడిన తొర్రూర్, జనగామ మున్సిపాలిటీలు లక్కీ డ్రా ద్వారా చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. తొర్రూరు, జనగామలో సోమవారం పరస్పర విమర్శలు, ఆరోపణల మధ్య ఉద్రిక్తత నెలకొంది. అయితే అనూహ్యంగా ఇక్కడ ఎన్నికను వాయిదా వేశారు. దీంతో మంగళవారం తిరిగి ఎన్నికల నిర్వహించారు. జనగామ మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా బాలామణి (కాంగ్రెస్), వైస్ చైర్మన్: పర్వతాలు (బీఆర్ఎస్) ఎన్నికయ్యారు. తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్: తూనం శ్రవణ్ (కాంగ్రెస్)వైస్ చైర్ పర్సన్: రజిని ఎన్నికయ్యారు. డోర్నకల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్: కుండేటి రాజకుమారి

వైస్ చైర్మన్: లావణ్య ఎన్నికయ్యారు. భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్: బుర్ర కొమురయ్య

వైస్ చైర్మన్: శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఇదిలావుంటే తొర్రూరు మున్సిపాలిటీ పీఠం బీఆర్ఎస్‌కు దక్కకుండా ఉండాలని కాంగ్రెస్ నీచ రాజకీయాలకు పాల్పడిందని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో చైర్మన్ ఎన్నికను మంగళవారానికి వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించు కునేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నిందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు వెళ్లకుండా ఇంచార్జిలు మధుసూదనాచారి, సత్యవతి రాథోడ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. తొర్రూరు వెళ్లకుండా మహబూబాబాద్‌బులోనే సత్యవతి రాథోడ్‌ను హౌస్ అరెస్టు చేశారు. ఇక మధుసూదనచారిని హన్మకొండ శాంతినికేతన్ అపార్ట్‌మెంట్‌లో సుబేదారి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా సోమవారం నాడు ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. నిన్న ఉద యం 10 గంటలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తొమ్మిది మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి తొర్రూరుకు చేరుకున్నారు. అయితే, అన్నారం రోడ్డు వద్ద ఆయనను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, బీఆర్ఎస్ కార్యకర్తలు అభ్యంతరం తెలుపడంతో కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. మరోవైపు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఆమె అత్త ఝాన్సీరెడ్డి మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనకు దిగారు. మాజీ మంత్రి దయాకర్‌రావును అడ్డుకోవడమేంటని ఆగ్రహం వ్యక్తంచేశారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య తొర్రూరు మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకునే క్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. ఒకే ఓటును రెండుచోట్ల వినియోగించొద్దని అంటూ ఖమ్మం -వరంగల్ జాతీయ రహదారిపై కారుకు అడ్డంగా బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్ లాఠీచార్జ్ చేసి కార్యకర్తలను చెదరగొట్టి, ఎంపీని అనుమతించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో దయాకర్‌రావు పీఏ భాసర్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దురుసుగా ప్రవర్తించి దాడికి పాల్పడ్డారు. పోలీసులు వెంటనే జోక్యం చేసుకొని ఆయనను రక్షించారు. విషయం తెలుసుకున్న దయాకర్‌రావు మున్సిపల్ కార్యాలయం సమీపంలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. తన 45 ఏండ్ల రాజకీయ జీవితంలో ఇంత నీచమైన రాజకీయాలు ఎప్పుడూ చూడలేదని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నా పోలీసులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు.

# 19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం

**కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు**

**కేబినేట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు**

హైదరాబాద్,ఫిబ్రవరి17 : తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి.

ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

# ఇతర దేశాల ఆదేశాలు ఇక్కడ పనిచేయవు

**బంగ్లా సార్వభౌమాధికారంలో వేలుపెట్టనీయం**

**భారత్ లక్ష్యంగా విమర్శలు చేసిన యూనస్**

ఢాకా,ఫిబ్రవరి17 : బంగ్లాదేశ్‌లో రాడికల్ శక్తులకు సహాయం చేయడం, మైనారిటీ హిందువులను రక్షించడంలో విఫలమయ్యారని విమర్శలు ఎదుర్కొంటున్న బంగ్లా తాత్కాలిక పాలకుడు మహ్మద్ యూనస్ దిగిపోతూ భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కారు. భారతదేశ సార్వభౌమాధికారాన్ని ధిక్కరిస్తూ, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. 2024లో హసీనా తన పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చిన తర్వాత యూనస్ అధికారం చేపట్టి బంగ్లాలో భారత వ్యతిరేకతను పెంచి పోషించాడు. తాజాగా ఆయన చేసిన ప్రసంగంలో భారత్‌పై తన వ్యతిరేకతను వెల్లడించారు. విదేశాంగ విధానంలో బంగ్లాదేశ్ సార్వభౌమాధికారం, గౌరవం, స్వాతంత్ర్యాన్ని తిరిగి పొందిందని, ఇకపై ఇతర దేశాల ఆదేశాలపై పనిచేయదని చెప్పారు. భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటూ ఈ వ్యాఖ్యలు చేశాడు. భూటాన్, నేపాల్, 'సెవెన్ సిస్టర్స్'తో బంగ్లాదేశ్ అపారమైన ఆర్థిక సామర్థ్యాన్ని కలిగి ఉందని చెప్పారు. భారతదేశంలోని అంతర్భాగమైన 7 ఈశాన్య రాష్ట్రాలను ఉద్దేశించి యూనస్ ఈ వ్యాఖ్యలు చేశారు. తన హయాంలో చైనా, జపాన్, యూఎస్ఏ, యూరప్‌తో బంగ్లా సంబంధాలను పెంచానని, భారతదేశ వ్యూహాత్మక 'సిలిగురి కారిడార్'కు సమీపంలోని తీస్తా నదిపై చైనా సహాయంతో ప్రాజెక్టులు కడుతున్నామని చెప్పారు. ఇదే కాకుండా బంగ్లాదేశ్ సైన్యాన్ని విదేశాల దురాక్రమణను ఎదుర్కోవడానికి బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. ఇది భారత్‌ను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యగా పరిగణిస్తున్నారు. తాజాగా జరిగిన బంగ్లాదేశ్ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) సంచలన విజయం సాధించింది. ఆ పార్టీ అధ్యక్షుడు తారిఖ్ రెహ్మాన్, బంగ్లాదేశ్ ప్రధానిగా 17న ప్రమాణస్వీకారం చేశారు. అయితే, దిగిపోతూ కూడా యూనస్ తన భారత వ్యతిరేకతను దాచుకోలేదు. పరోక్షంగా భారత్‌తో బంగ్లా సంబంధాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారు.

--------------

## పుట్టినరోజు సందర్భంగా కామేపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ మరియు గ్రామశాఖ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 17 :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత, అభివృద్ధి ప్రదాత, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకలు కామేపల్లి కొత్త లింగాల కోట మైసమ్మ తల్లి దేవస్థా నం లో బర్త్డే సందర్భంగా పూజలు జరిపించడం మరియు బర్త్డే గుర్తుగా ఒక మొక్క నాటడం అనంతరం కామేపల్లి మండల కేంద్రంలో జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ జరుపుకోవడం జరిగింది ఈ జన్మదిన వేడుకలలో ఎమ్మెల్సీ తాత మధు, సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.పాలొగొన్నారు

ఈ సందర్భంగా "హ్యాపీ బర్త్ డే కేసీఆర్ సార్ హ్యాపీ బర్త్ డే "జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్థిల్లాలి వర్థిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్థిల్లాలి"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

## మానుకోటలో సిపిఐ కౌన్సిలర్లకు ఘన సన్మానం

- దగాచేశినా మోసం చేసినా సీపిఐ గెలుపు ఆపలేక పోయారు.
- దర్మన్న వారసత్వ ధర్మమే గెలిచింది.
- వెన్నుపోటు దారులకు బుద్ధి చెప్పి ప్రజాక్షేత్రంలోనే సిపిఐ జెండా ఎగిరింది.
- సిపిఐ కేసముద్రం మండల కార్యదర్శి చొప్పరి శేఖర్.



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్ కేసముద్రం :** సిపిఐ వీరభవన్లో జరిగిన ఘన సన్మాన కార్యక్రమంలో ఇటీవల మానుకోట మున్సిపాలిటీ ఎన్నికల లో కాంగ్రెస్ మోసాన్ని ఎదుర్కొని. కుట్రలో కుయుక్తులు నక్కజిత్తుల వేషాలు వేసినా స్వతంత్రంగా మూడు కౌన్సిల్ స్థానాలను సిపిఐ కౌన్సిలర్ బి అజయ్ సారధి రెడ్డి .రేచపల్లి నవీన్ నర్రా సంధ్య శ్రావణ్ ల గెలుపును సిపిఐ జెండా ను అర చేతి అడ్డంపెట్టిన సూర్యుని వలె కాంగ్రెస్ వైనం ఉన్నప్పటికీ ప్రజా యుద్ధ నవుకలైన ధర్మన్న వారసత్వంగా గెలుపు తథ్యమైంది ప్రజాక్షేత్రంలోనే తేలిపోయిందని సన్మానించుకున్న.కోరుకొండపల్లి సిపిఐ పార్టీ నాయకత్వం వారిని ఘనంగా శాలువాతో సత్కరించుకొని సన్మానించి అభినందనలు తెలియజేశారు. వార్డుల అభివృద్ధి కోసం గతంలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించి వారికే ప్రజలు పట్టం కట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కేసముద్రశీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ పూజారి రవి దాసరి సాయిలు .తదితరులు పాల్గొన్నారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17 : వివాహాది శుభకార్యాల సీజన్ మొదలైన వేళ బంగారం ధరలు స్వల్పంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న పరిణామాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు వరుసగా రెండో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. మంగళవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధరపై ఏకంగా రూ.1,530 తగ్గి రూ.1,54,910 వద్ద కొనసాగుతోంది. గడచిన రెండు రోజుల్లో రూ.2,840 మేర ధర తగ్గడం విశేషం. ఇక అభరణాల తయారీలో వినియోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ.1,400 తగ్గి రూ.1,42,000కు చేరింది. బంగారంతో పాటే వెండి ధర కూడా భారీగా పతనమై కేజీ ధర రూ.2,65,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 5 వేల డాలర్ల మార్కు నుంచి 4,930 డాలర్ల స్థాయికి పడిపోవడంతో దేశీయంగా కూడా ధరలు దిగొచ్చాయి. దానికి తోడు డాలర్ విలువలో మార్పులు కూడా బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి.

# శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కేసముద్రం

## ముస్సిపాలిటీలో మారని క్రైస్తవుల దీనస్థితి





- **ప్రత్యేక స్థలము లేక శవాన్ని నీటి గుంతలోనే పూడ్చిన దయనీయ పరిస్థితి**
- **క్రైస్తవుల పట్ల కపటప్రేమ చూపుతున్న ప్రభుత్వాలు**

**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్ కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో క్రైస్తవుల దీనస్థితి రోజుకింత ఇంకా దయనీయంగా మారుతుంది. ఎంతో గొప్పగా కేసముద్రం అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఎన్నో ఏళ్లుగా క్రైస్తవుల సామాజిక అవసరాలు మాత్రం తీరడం లేదు.

మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన సందిరి ఈశ్వర్ ను నిన్న రాత్రి కాలంలో చనిపోగా. అతనిని ఈ రోజున సమాధి చేయడం కొరకు పెద్దయి చెరువు వద్దకు తీసుకొచ్చారు.

క్రైస్తవులకు సమాధుల కొరకు ప్రత్యేక స్థలం లేనందున , పెద్దాయి చెరువు మత్తడి వద్ద త్రోవ పక్కన ఉన్న కొంచెం ఖాళీ స్థలంలో సమాధి చేయడం కొరకు గోయి తీయడం జరిగినది. ఇంటి వద్ద నుంచి శవమును సమాధి చేయడం కొరకు తీసుకొని వచ్చేసరికి సమాధి నిండా నీళ్లు వచ్చాయి. గత్యంతరం లేక వేరే చోట స్థలం లేనందున ఆ నీటిలోని సమాధిని చేయడం జరిగింది.

ఈ దయనీయమైన పరిస్థితిని చూసి అక్కడికి వచ్చిన వార్డు కౌన్సిలర్ , బంధువులు, మిత్రులు, ప్రతి ఒక్కరు కన్నీటి పర్యంతమయ్యారు.

కేసముద్రం మండల కేంద్రంలో సమాధుల స్థలం కొరకు క్రైస్తవులు, వచ్చిన ప్రతి ఎమ్మార్వోలకు మరియు స్థానిక నాయకులకు, జిల్లా కలెక్టర్ కు, ప్రతి ఎమ్మెల్యేకు, చెప్పుకుంటూ వస్తున్నారు.

కానీ ఇంతవరకు క్రైస్తవ స్మశాన వాటిక కొరకు స్థలంను కేటాయించి ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరం.

గతంలో కూడా ఇలానే చాలా సార్లు జరిగినవి. ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు నాయకుల దృష్టికి అధికారుల దృష్టికి తీసుకుపోయిన కానీ క్రైస్తవుల దీనస్థితిని అర్థం చేసుకొని సమస్యను పరిష్కరించిన వారు ఒక్కరు లేరు.

ఇప్పటికైనా స్థానిక తహసిల్దార్ మరియు కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ కార్యవర్గం, క్రైస్తవుల ఈ దీనస్థితిని సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు చేరవేసి రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని క్రైస్తవుల స్మశాన వాటిక కొరకు కేటాయించేలాగున చూడగలరని విజ్ఞప్తి చేసుకుంటున్నారు.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ చొరవ తీసుకొని త్వరగా ఈ మునిసిపాలిటీ కేంద్రంలో క్రైస్తవుల సమస్యలను పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పిల్లి కుమారస్వామి అన్నారు.

# ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆదేశాల మేరకు నిర్వహణ**







**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (చట్టం న్యూస్) :** చిన్నగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ఆవరణంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను మంగళవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, మాజీ డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నినాదాలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన పోరాటం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం నిరంతరం పోరాడి తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపిన దూరదృష్టి వల్ల ప్రతి వర్గానికీ మేలు జరిగిందన్నారు. రైతు బంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా పేద ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు. కేసీఆర్ ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గాడిపెల్లి శ్రీనివాస్, గాడిపెల్లి వెంకన్న, గండి వెంకన్న ,గాడిపెల్లి నర్సయ్య,యాదగిరి,జనార్ధన్,నర్సయ్య, లోకేష్,కార్తీక్ , బోయినచిన్న యాకన్న,మంచాల గౌరీష,కొమ్ము కృష్ణ , చిత్తరి మల్లయ్య,చిత్తరి వెంకన్న, బొల్లు రాములు, చిత్తరి రవి,దోమల మదారు,బొల్లు లింగరాజు మండవ అజయ్ మండవ ఉప్పలయ్య,తేలుకుంట్ల జనార్ధన్,సత్యం, బానోత్ వెంకన్న, బానోతు తారు,బానోత్ రవి,కండె విజేందర్, దుడ్డేల సైదులు,బొల్లికొండ నాగరాజు మద్దెలదశరథ, మద్దెల రామకృష్ణ,పిల్లి నర్సయ్య,మండలి మంగయ్య, షేక్ ఇస్మాయిల్, వార్డు సభ్యులు గంగాధరి అనిల్ ,బానోతు సుమన్,మాచర్ల సుజాత ఉపేందర్,చిత్తనూరి ఉపేందర్ మురారి ఉమేష్ ,కృష్ణగండి గణేష్, గంగరబోయిన గణేష్ బి.ఆర్.ఎస్ యువకులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిద్ధరాచర్ల దుర్గం గ్రామాల్లో జాతీయ నులి పురుగుల దినోత్సవం, పాల్గొన్న సర్పంచ్ సాకే రామాంజనేయులు



**నార్పల ఫిబ్రవరి 17, (చట్టం) న్యూస్ :** నార్పల మండలం సిద్రాచర్ల మరియు దుర్గం ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రం నందు నులి పురుగుల జాతీయ దినోత్సవ సందర్భంగా సర్పంచ్ సాకే రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండైజోల్ మాత్రలను నులిపురుగుల నివారణకు 1-19 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

కడుపు నొప్పి, నీరసం, ఆకలి మందగించడం, రక్తహీనత వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుని సంప్రదించి

నులిపురుగుల నివారణకు ప్రతి విద్యార్థి

పరిశుభ్రత పాటించి నులిపురుగుల నివారణకు సహకరించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాకే కుల్లాయప్ప వైద్య సిబ్బంది ఎమ్మెల్యే హెచ్ పి అమృతాంజలి హెడ్మాస్టర్ రామాంజనేయులు మరియు ఉపాధ్యాయులురమేష్ రెడ్డి .సంజీవరాయుడు. వెంకటేశ్వర్లు.ఇందిరమ్మ అంగన్వాడి టీచర్ బాలమ్మ పెద్దక్క ఆశా వర్కర్ వీరనారాయణమ్మ పాల్గొన్నారు



## సాంబయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 17 :** కామేపల్లి మండలం కొమ్మినేపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చల్ల సాంబయ్య మంగళవారం నాడు అనారోగ్యంతో మరణించారు. వారి భౌతిక కాయానికి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకులహనుమంతరావు, సర్పంచ్ ధరావత్ అనురాధ జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, తోటకూరి శివయ్య, గుజ్జర్లపూడి రాంబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మరి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు, ఒక ఇంటి యజమాని కోల్పోవడం ఇంటి వాళ్లకు తీరని లోటుగా ఉంటుందని, మల్లి బాబు యాదవ్ విచారం వ్యక్తం చేశారు. వారికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చల్ల సాంబయ్య మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతూ చివరి వరకు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగానే మరణించారని, వారు పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, షేక్ రబ్బానీ పాషా, ధరావత్ లాలు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్,చల్ల మల్లయ్య చల్ల నాగేశ్వరరావు, చల్ల పెద్ద మల్లయ్య, బండి నాగేశ్వరరావు, దేరంగుల తిరపయ్య, రామచంద్రు, మొగిలి శ్రీను, మరియు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయితో మహాశివుడికి అపచారం

**దుండుగుల దుందుడుకు చర్యలపై సిపి ఆగ్రహం**

**తక్షణ చర్యలకు సజ్జన్నార్ ఆదేశం**

హైదరాబాద్,ఫిబ్రవరి 17(ఆర్ఎన్ఎ):శివరాత్రి పర్వదినం వేళ గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. దేవాలయం వద్ద శివునికి గంజాయిని ప్రసాదంగా సమర్పించబోయారు కొందరు ప్రబుద్ధులు. అంతేకాదు.. దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. సదరు వ్యక్తుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయాన్ని నేరుగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కి దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై సీరియస్‌గా స్పందించిన సీపీ సజ్జనార్.. వీడియోలోని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు.. సదరు గంజాయి బ్యాచ్‌ను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని శంషాబాద్ ధర్మగిరి దేవాలయం వద్ద మహా శివునికి గంజాయిని ప్రసాదంగా పెడుతున్నామంటూ కొందరు యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దేవుడికి అందరూ కొబ్బరికాయ కొడితే.. తాము ప్రత్యేకంగా గంజాయి పెడుతున్నామంటూ వీడియోలో వివరించారు. దీనిని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు.. నగర సీపీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో వీడియోను పరిశీలించి.. సదరు యువకులు బడంగ్‌పేట్‌కు చెందిన చరణ్‌తోపాటు అతడి స్నేహితులుగా పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ తరహా రీల్స్ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యువకులను నగర సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.

------------

## కరీంనగర్ రూరల్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 17 , ( చట్టం బ్యూరో ) ;** కెసిఆర్ జన్మదిన పురస్కరించుకొని దురషెడ్ , గోపాల్పూర్ నాలుగవ డివిజన్ లో కేక్ కటింగ్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్పొరేటర్ అభ్యర్థి బెజ్జంకి అంజయ్య, సుంకిశాల సంపత్ రావు, తోట తిరుపతి ఆరే శ్రీకాంత్, వేల్పుల నారాయణ, గోలే రాజ్యలక్ష్మి, శ్రీరామోజు తిరుపతి, ముస్కు మల్లారెడ్డి, మంద రాయమల్లు, , గోనె నరసయ్య, గుండేటి కుమార్, నేరెళ్ల శ్రీనివాస్, గోలే సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 5000 వేల రూ ఆర్థిక సాయం అందజేసిన

**సన్న నరసింహ యాదవ్**



**భూదాన్ పోచంపల్లి ; ఫిబ్రవరి 17 (చట్టం ప్రతినిధి) :** పట్టణ కేంద్రంలోని ముక్తాపూర్ 1వ వార్డు కు చెందిన నోముల వెంకటరెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇటీవల మృతి చెందారు . ఈ ఘటనతో తీవ్ర బాధలో ఉన్న కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ 1 వ వార్డు ఇన్చార్జి సన్న నరసింహ యాదవ్ 5000 ఆర్థిక సాయం అందజేశారు . తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తను ఓటమి చెందినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నందుకు సన్న నరసింహ యాదవ్ చేస్తున్న సేవలకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు . భరోసా అయినా నరసింహ యాదవ్ కు అభినందనలు తెలియజేశారు కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం



**బోయిన్ పల్లి, పిబ్రవరి 17 ( చట్టం న్యూస్ ):** బోయిన్ పల్లి మండలం కోరెం గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు "భారత దేశ స్వాతంత్ర ఉద్యమం" లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర అనే అంశం పై వ్యాస రచన కార్యక్రమం నిర్వహించి గెలుపొందిన విజేతలైన ప్రథమ బహుమతి ఆర్ రష్మిని,ద్వితీయ బహుమతి డి దీక్షిత,తృతీయబహుమతి వి. దీక్షిత లకు బహుమతులను నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ భారత దేశ గొప్ప స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ అని వారు చేసిన కృషి వల్లే నేడు స్వతంత్రం వచ్చింది అని మహోన్నత పోరాట యోధుడు అని కొనియాడారు.వారిని స్ఫూర్తిగా తీసుకుని నేటి తరం విద్యార్థులు వారి భవిష్యత్ లక్ష్యాల కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని వేణు యాదవ్,వాలంటీర్స్ ప్రశాంత్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్‌కు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేసిన కర్నాటి కృష్ణ




**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 17 :** తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రాణం పెట్టిన నాయకుడు, బీ ఆర్ ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, మన గర్వకారణం. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయన అచంచల సంకల్పం, అపారమైన ధైర్యం, దూరదృష్టి నాయకత్వం తెలంగాణను అభివృద్ధి దిశగా నడిపించింది. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి.ఆయనకు ఆయురారోగ్యాలు, ఆనందం, మరెన్నో విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఆయన ఆశయాలు నిత్యం వెలుగొందాలని ప్రార్థిస్తున్నాను.

## చట్టం సాహితీ లోకం

95814 19999

నేదునూరి మాట

### రంగుల హంగులు వద్దు విలువల రాజకీయాలే ముద్దు



హంగు ఆర్భాటాలకు నిలయమైన
రాజకీయ రంగంలో హంగు
ఇప్పుడొక కొత్త జంగుకు తెరలేపింది

ఎవరు ఎవరిని ఎపుడు ఎలా
తీసుకువెళుతారో తెలువని స్థితి
నెలకొన్నది పార్టీ కండువాలు
మార్చడంలో పోటీ పెరిగింది

క్యాంపు రాజకీయాలు పెరిగి
ప్రజాస్వామ్యం రిసార్టుల్లో బంధీ
అయింది ఓటువేసినన ఓటరు
బిక్కుమంటూ నాయకుల
చోద్యం చూస్తూ బిత్తరపోయే

ఎన్నో ఆకాంక్షతో ఆశలతో
గెలిపించిన వాడు
భవిష్యత్తులో ఏమి చేస్తాడో
అని ఎదిరి చూడవట్టే

గెలిచినోడు మాత్రం
అష్టద్వారాలల్లో బంధీ ఆయె
విందుల వేటలోజల్సా చేయవట్టె
ప్రజాసేవకు ప్రతిజ్ఞ చెయ్యాల్సిన
వేళ దోభూచు రాజకీయాలు
ఆడుతున్నారు

పార్టీల కంచే దాటకుండా
పహారాల మధ్య చిక్కుకుపోయి
జనం కష్టాలు వినాల్సిన వారు
పదవుల బేరసారాల సందడిలో
కాలాన్ని గడుపుతున్నారు

ఎన్నికైన కౌన్సిలర్ కార్పొరేటర్
మార్కెట్లో అమ్ముడుపోయే
వస్తువు అయినారు
గల్లినాయకుడు గాల్లో
తేలిపోతున్నాడు

హైవేస్ పక్కన రిసార్టులు
వారికి పునరవాసమైనాయి
ప్రజాస్వామ్య వాణి మద్యం
మత్తులో మునిగిపోయి
మూగపోయింది

ఒక చేత్తో ప్రజా తీర్పు పట్టుకొని
మరో చేత్తో రిసార్ట్ తాళం చెవి
పట్టుకొని కంపుకొట్టే క్యాంపు
రాజకీయాలు వర్ధిల్లుతున్నాయి

ఓటరు నమ్మకాన్ని హేళన చేసే
వింత సంస్కృతి రాజ్యమేల వట్టె
పార్టీల మాయాజాలంలో
ఓటర్లు ఓడిపోతున్నారు
హంగుల ఆర్భాటాలు వద్దు
విలువలతో కూడిన
రాజకీయాలే ముద్దు

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
కరీంనగర్
9440245771

## చట్టం సాహితీ లోకం

95814 19999

### తెలుగు వెలుగు శిఖరం చైతన్య రాజు

(నూతన సాహిత్య ప్రక్రియ నీడలు)

1. తెలుగు వెలుగు శిఖరం
తెలుగు భాషా దీప్తి
తెలుగు కోసం తపించే హృదయం ఆయన సొంతం
.... ఆయనే మన చైతన్య రాజు

2. తెలుగు సంస్కృతి పరిరక్షణ లక్ష్యం
ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహణ
కార్యదీక్షపరుడు
తెలుగు జ్యోతిని వెలిగించిన చైతన్య శిఖరం
..... మన చైతన్య రాజు

3. తెలుగు సాహిత్యానికి ఆయనే మార్గదర్శి
భరోసా
కవులకు కళాకారులకు రచయితలకు
ఆయనే కళాపోషకులు చైతన్య రాజు
....అభినవ శ్రీకృష్ణదేవరాయలు

4. ఆయన పేరు చెబితే
తెలుగు తేజానికి శక్తి
తెలుగు కోసం నిరంతరం ఆయన తపన
చైతన్యవంతమైన వజ్ర సంకల్పం
..... మన చైతన్య రాజు

5. తెలుగు తల్లి వైభవాన్ని ప్రపంచానికి
చాటిన తెలుగు తేజం చైతన్య రాజు
తెలుగు భాష ఆయన శ్వాస
.....తెలుగు సింహాసనం
ఆయన వేదిక

(డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలో కిమ్స్



వైద్య కళాశాల ,కిమ్స్ హాస్పిటల్స్ మరియు గోదావరి యూనివర్సిటీల సంయుక్త ఆధ్వర్యంలో సంస్థల ఫౌండర్ కె. వి .వి. సత్యనారాయణ రాజు ( శ్రీ చైతన్య రాజు) నిర్వహణలో ఫిబ్రవరి 28 మార్చి 1వ తేదీలు రెండు రోజులపాటు నిర్వహించనున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతం కావాలని ఆశిస్తూ శ్రీ చైతన్యరాజును అభినందిస్తూ రచించిన కవిత)

నడక కవి, అక్షర ప్రవీణ
నల్లా నరసింహామూర్తి
సీనియర్ తెలుగు లెక్చరర్
శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు
కురసాల వారి వీధి
అమలాపురం ...533201
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
9247577501



## చట్టం సాహితీ లోకం

95814 19999

### క్లాస్ వెట్టి చాకిరి...!

ఆలోచిస్తే అవుననిపిస్తుంది
నిజాన్ని నమ్మాలనీ గుర్తొస్తుంది.
ఏ వ్యవస్థ అయినా
ఏ కార్యాలయమయినా
గెస్ట్ ,పార్ట్ టైమ్, పేరుతో
వెట్టిచాకిరి చేయిస్తోంది.
హక్కులు హరిస్తోంది.
పి. ఎఫ్ సౌకర్యం లేదు
సామాజిక భద్రత ఉండదు
ఉద్యోగ రక్షణ లేదు
మరణిస్తే గౌరవం ఉండదు.
ఇబ్బందులు ఎన్ని ఉన్నా
అడగడానికి విలువ లేదు
మనుషులన్న మాటే లేదు.
క్లాస్ వెట్టి చాకిరి
నేటి సమాజంలో భాగమైనది
అభద్రతా భావమును పెంపొందిస్తుంది.
ఉద్యోగులమో కాదో అని
సందేహం కలిగిస్తుంది
ఎప్పుడు ఉద్యోగం పోతుందో అనీ
నిత్యం భయం వెంటాడుతోంది.
కేవలం బ్రతుకు పోరు సాగుతుంది



ఎవరికి పట్టని జీవితాలు
భద్రత లేని బ్రతుకులు
పేరే గొప్ప
అడుక్కొని బ్రతకలేము
అభివృద్ధి చెందలేము
భలే వింత జీవులం !
కృంగి కృశించి పోతున్నాం
కాలంలో నశించి పోతున్నాం.
మిము ఎవరో కాదు
గెస్ట్,పార్ట్ టైం పేరుకే ఉద్యోగులం
నిత్య బానిసలం.


డా. యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం

------------

## చట్టం సాహితీ లోకం

95814 19999

### మాయ! అంతా అన్నీమాయ! విశ్వమంతామాయజగన్మాయ



మాయా మేయ జగంబె! నిశ్చమ్ము! నిశ్చయమ్మని నమ్మి! ఈ ఇల్లాలు,పుత్రులు
శరీరంబు శాశ్వతమని నమ్మి!
సత్య హరిశ్చంద్ర..నాటకంవలె
అర్థమైతే సిద్ధాంతం! అర్థం కాకపోతే వేదాంతం! ఆర్యోక్తి!

ఈ చరాచర సృష్టిలో గల 84 లక్షలజీవరాసులలో 21లక్షలు జీవులు మావిద్వారా జన్మిస్తా!
ఈ మావే సృష్టి మాయశీట!

మాయేరా అంతా మాయేరా ముందెనకా జరిగేదిమాయెరా
మనదన్నదిమనోళ్లుమాయేరా
జననం ఒకమాయేరామరణం ఒకమాయే రా!
మద్దె నున్న జీవితము ఒక మాయే రా!

నువ్వు తినక,కుడక,కూడపెట్టి దాచే ధనమశీతా మాయేరా!
అధికారమున్నప్పు జనంజైకొట్టే అమావాస,పున్నమిమాయేరా

ఇల్లు,ఇల్లాలు,పిల్లలు,తోబట్టు వులు,ఇల లోకం మాయే రా!
నువ్వు చదివిన పెద్దాచదువు!
చేసిన, పెద్దాకొలువు,తళ,తళ
లాడేతనువు,పొందేకోట్లజీతం
మాయేరా! అంతా మాయేరా!
ఆరడుగుల నేలేరా!మనదిరా!
ఇది శివుని నిత్య చిత్తము రా!

బెల్లంపై ఈగల్లా బంధువులా ప్రేమలా జల్లులు మాయేరా! ఈ జన్మ!ప్రతి కర్మ!మాయెరా! ఇక వచ్చె జన్మా! మాయే రా!
నీకత ముగిసేలోపేసూపించు!
నీ మాయ! అంతా మాయేరా!
రంగులు,రుచులు,వాసనన్ని అనుభూతులన్ని మాయే రా!

మాయ లోనే మన బ్రతుకు! నవ్వు! సుఖం! దుఃఖం! ఏడుపు! జీవితం!జీవనం!
అంతమాయే!అన్నిమాయేరా!
ఆశ!పాశం!కోరిక!కల!ఆశయం
ఆదర్శం!అందం!అన్నీమాయే!

డాక్టర్ ప్రాత రాజశేఖర్, ప్రభుత్వ విశ్రాంత గురుకుల ఉపాధ్యాయులు,
చోడవరం.

## చట్టం సాహితీ లోకం

95814 19999

### దిక్కులు దద్దరిల్లేటట్లు నిబ్బరముగా రాయి కవిత్వం....వేనాప ..!



ఏమిటి ఏం రాస్తున్నావు..?
ఎలా రాస్తున్నావు..?
మా చెవిలో పువ్వులు మొలిచాయా ఏమిటి..?

రాచేవాడికి చదివే వాడు లోకువంట
చదువుతున్నారా లేదా అనే సోయలేకుండా..
అలా అలా రాస్తున్నావు..? ఏం..?

బుర్ర వుండే రాస్తున్నావా..?
బుర్ర లేకుండా రాస్తున్నావా...?
చదివేవాడు ఏమన్నా వెర్రి వెంగళప్పా..?

నాలుగు మంచి విషయాలు రాయమంటే
నిజాలు దాయకుండా రాస్తున్నావు
అవి చదివి తట్టుకునే శక్తి అందరికి వుండాలి కదా..?

నీ కవనాలు నిప్పు కణంలా కాలు తున్నాయి
హృదయాంతరాన్ని అల్లకల్లోలం చేస్తున్నాయి
ఎద లో బడబాగ్నులు బద్దలవుతున్నాయి..!

నింగి నుంచి పుడమి వరకు
సప్తసముద్రాల అగాథాల అంచుల వరకు
నిశి రాత్రి కురిసే వెన్నెల కిరణాల వరకు

భగ భగ మండే అగ్ని జ్వాలలు
నెచ్చెలి నులి వెచ్చని గిలిగింతలు
పదహారణాల పడతి పలకరింపులు

కవిత్వంమనే కదనరంగంలో కదలాడుతున్నాయి
మనసు తెరపై నాట్యాలు చేస్తున్నాయి
పదబంధాలు పాదరసంలా కదలాడుతున్నాయి..!

తట్టుకునే శక్తి అందరికి వుందా అనే సందేహం
తడబడుతూ తలపడుతున్నాయి పదాల పదబంధం
హృదయం లో దిగబడినట్లు వుంది కవిత్వం అనే శూలం

రాస్తున్నావు కదా రాయి ...ఆపకుండా రాయి
అలసిపోకుండా రాయి ..గుండెలు అదిరేటట్లు రాయి
రాత ద్వారా సమాజాన్ని చైతన్యం చేయాలి కదా..!

రాయడం నీ హక్కు..చదవడం మా బాధ్యత కదా..!
మరో ప్రపంచాన్ని దద్దరిల్లేటట్లు రాయి..!
దిక్కులు దద్దరిల్లేటట్లు నిబ్బరముగా రాయి
కవిత్వం...."వేనాప"...!

రచన:- వేనాప
భవాని నగర్ కోదాడ
98484 32533

--------

## చట్టం సాహితీ లోకం

95814 19999

### అమరం అమరం ఈ ప్రేమ :

అమరం అమరం ఈ ప్రేమ
అవనికే అమృతం ఈ ప్రేమ
సృష్టిలో అతి పవిత్రమైనదిఈ ప్రేమ
విశ్వ చైతన్య సంతకంఈ ప్రేమ

సకల జనుల మదిలో అనంత
ప్రేమను పెంచెను అలనాడు శ్రీకృష్ణుడు
విశ్వ ప్రేమను పంచెను మదర్ తెరిసా
ప్రేమ అయినది విశ్వజనీనత

కావాలి దానిని అందుకొనే స్తోమత
అంతః సౌందర్యరాశి ప్రేమతో
ఎదుటి మనిషి లోపాలు చూడనిది

నిజ ప్రేమ తార తమ్యాలు లేనిది
సృష్టిలోని ప్రతి జీవికి ప్రేమ కావాలి
ప్రతి మనసున ప్రేమ మొలకలు వేయాలి

ప్రేమ లేని బతుకు ఒక అగాథం
ప్రేమ లేని జీవితం ఒక అంధకారం
సకల జీవులకు సమ్మోహనం ప్రేమ



సర్వ మతాల సారాంశం ప్రేమ
విశ్వ చైతన్యమూర్తి ఈ ప్రేమ
సకల జీవుల యెడల సమ భావము ఈ ప్రేమ

సర్వ సృష్టికి మూలం ప్రేమ
సర్వ విధముల శుభదాయకం ప్రేమ
సృష్టిలోఅమరం అమరం ప్రేమ.

డాక్టర్ కవికోకిల కొఠారి వెంకటరత్నం.

కవి, రచయిత.వి. కోట. చిత్తూరు. జిల్లా.
9000169823.

### ప్రకృతిని కాపాడదాం

ఆశగా ఆకాశం వైపు ఎదురు చూపులు
చేతులు జోడించి మొక్కుతున్న మొక్కులు
ముఖం చాటేస్తున్న మబ్బుల కోసం
చేస్తున్న ప్రార్థనలు
కురియని వర్షంతో ఎండిపోతున్న పంటలు
ఏమి చేయాలో తోచక దుఃఖాన్ని గుండెల్లో
దాచుకుని పడుతున్న దిగులు
కళ్ళు కాయలు కాసేలా ఉగ్గపడుతున్నాడు ప్రాణాలు
ప్రకృతిలో నాశనం చేస్తూ ఉంటే ఎలా పడతాయి వర్షాలు
అడవులు కొట్టివేస్తూ చేస్తున్నాడు కప్పలకు పెళ్లిళ్లు
గాయం ఒకచోట ఉంటే మందు ఒకచోట పెట్టటాలు
సాంకేతికత పెరిగింది అన్న పేరుతో
వదులుతున్నాడు విషవాయువులు
పర్యావరణాన్ని పాడుచేస్తూ పడుతున్న కష్టాలు
పంటచేలను ప్లాట్లుగా మార్చి పలుకుతున్నాడు సూక్తులు
సంపాదనే ధ్యేయంగా బ్రతుకుతున్న మానవులు
రైతు కష్టాన్ని చూడని ప్రభుత్వాలు
సృష్టి ధర్మాన్ని పాటిస్తేనే క్షమిస్తాయి రుతువులు
మన ధర్మం మనం చేయక ఎన్ని గుళ్ళు తిరిగినా పూడ్చలేము నష్టాలు



తొలగిపోవు మనకున్న కష్టాలు
ఇకనైనా ప్రకృతిని పర్యావరణాన్ని
కాపాడుకుంటూ సాగాలి జనులు
అప్పుడే సగటు మనిషి జీవితంలో
నిండుతాయి వెలుగులు

పేరు:-రవీంద్రబాబు అరవా
ఊరు:- హైదరాబాద్



## చట్టం సాహితీ లోకం

95814 19999

### రమణీయ సౌందర్యపు ప్రతీకలు రతీ మన్మథులు

ఇంచు వింటితో అందరి మనసు గాయపరచు కంతుడు,
పంచ సుమ శరములతో ప్రమదమును సృష్టించు అంగజాతుడు!


విష్ణు మానస పుత్రుడు గాడే చక్కెర విలుకాడు,
వసంత కాలపు అధిపతి వసంతుని చెలికాడు!

పరమశివుని కోపమున మారెను మారుడు అనంగునిగా,
ప్రపంచశాంతికై కుమారుని జననమునకు కారణముగా!

ప్రజాపతి దక్షుని సుత గాదే రమణీయ రతీదేవి
పసరురెక్కల పక్కి వాహనదారుడు మారుని ప్రియదేవి!

కామదేవునికే కామము తెప్పించిన అతిలోక సౌందర్యరాశి,
కావ్య నాయికలను తలదన్నెడి కమనీయ లావణ్యరాశి!

ప్రణయ భావన పరిమళింపు వేదనలను



తెచ్చునంట,
ప్రమద లక్షణముల కెల్ల సాధనముల నిచ్చునంట!

మన్మథుండు పూల శరముల తోడ శోధనల నిచ్చునంట,
మన్మథ సతి రతి ప్రేమ జల్లులను కురిపించునంట!

అన్యోన్య దాంపత్యమునకు ఆదర్శమైన రతీ మన్మథులు,
అనురాగ శృంగారమునకు వారే అసలైన ప్రతీకలు!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

## వేసవి నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు: కలెక్టర్

గుంటూరు,ఫిబ్రవరి17 వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు ఏర్పాట్లు చేయాలని అన్నారు. అవసరమైన చోట్ల ట్యాంకర్లను సిద్ధం చేయాలన్నారు. మంగళవారం గుంటూరులోని కలెక్టరేట్‌లో నీరు, పారిశుధ్య కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపుకోవాలన్నారు. నీటివనరులను సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో జ్యోతిబసు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ కల్యాణ్ చక్రవర్తి, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రసూన తదితరులు పాల్గొన్నారు.





## ...పవిత్రప్రేమ

మనసున మనసై బ్రతుకున బ్రతుకుగా
కష్ట సుఖాలలో కలిమిలేములలో
ఒకరికొకరు తోడునీడగా అరమరికలు లేక

ఆకర్షణ ప్రేమని భావించక అందం
అశాశ్వతమని
మనసా కర్మణా వాచా
అనురాగ ఆప్యాయతలతో
అర్ధనారీశ్వర తత్వానికి ప్రతీకగా

ఎన్ని అవాంతరాలు ఎదురైనా
సమాజాన ఎవరు ఏమన్నా
ఒకరికొరకు ఒకరుగా జీవితాంతం
వృద్ధాప్యంలో కూడా ఒక్క నిమిషం
ఎడబాటు భరించలేని నిస్వార్థ ప్రేమికులు
వసుదైకానికే ఆదర్శం...!!



కవి మిత్ర, సాహిత్య రత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్
(పుష్యమి)
విశాఖపట్నం

----------

# తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

**మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

హైదరాబాద్,ఫిబ్రవరి17 : తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ 2025 -26 కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకారులకు ఇష్టమైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్ ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో




కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువకులు, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు.క్రీడాకారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంటర్ ద్వారా 24 గంటల సమాచారాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. 44 క్రీడాంశాలు 12 జిల్లాల వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీలు విజయవంతం కావాలని ఈ క్రీడలనుంచి మంచి ఛాంపియన్లు వృద్ధిలోకి రావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు పలువురు పాల్గొన్నారు.

# కోవూరు సమస్యలు పరిష్కరించండి

## సిఎం చంద్రబాబును కోరిన వేమిరెడ్డి దంపతులు

అమరావతి,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): కోవూరు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు తోడ్పాటు అందించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.. సీఎం చంద్రబాబును కోరారు. మంగళవారం అమరావతిలోని సీఎం కార్యాలయంలో వారు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా కనిగిరి రిజర్వాయర్ పనులను త్వరితగతిన చేపట్టాలని సీఎంను కోరారు. ముదివర్తి - ముదివర్తి పాలెం వరకు కాజ్ వే నిర్మాణ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గంగపట్నం, పల్లిపాలెం గ్రామంలో ఉప్పుటేరు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. బుచ్చిరెడ్డిపాలెం ÷ర్ స్టేషన్‌కు కావాల్సిన అదనపు సిబ్బందిని నియమించాలని సీఎంను కోరారు.

# ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్'గా హైదరాబాద్

**లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా 5 లక్షల మందికి ఉద్యోగాలు**
**ప్రపంచంలోని టాప్ 3 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా తెలంగాణ**
**'బయో ఏషియా 2026' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

హైదరాబాద్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): ఫార్మా రాజధానిగా పేరొందిన హైదరాబాద్ ను 'ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్' గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. 2030 నాటికి లైఫ్ సైన్సెస్ రంగంలో 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి... కొత్తగా 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ దశాబ్దం చివరి నాటికి ప్రపంచంలోని టాప్ 3 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో రాష్ట్రాన్ని ఒకటిగా నిలిపేందుకే 'తెలంగాణ నెక్స్ట్ - జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ(2026- 2030)' రూపొందించామని మంగళవారం హెచ్ఐసీసీ లో నిర్వహించిన 'బయో ఏషియా 2026' సదస్సు ఆయన వివరించారు. ఇప్పటి వరకు లైఫ్ సైన్సెస్ రంగంలో సప్లై కోసం మాత్రమే మన వైపు చూసిన ప్రపంచం ఇప్పుడు ప్రస్తుతం ఈ రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాల కోసం చూస్తోందన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేలా తెలంగాణను అన్ని రకాలుగా సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్,
యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ఎంఆర్ఎన్ఏ(పఖీజం), జీన్ ఎడిటింగ్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ వంటి అత్యాధునిక రంగాల్లో 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా ఇక్కడి యువతను తయారు చేస్తున్నామన్నారు. గ్లోబల్ హబ్‌ల సరసన నిలిచిన ఏకైక భారతీయ నగరం హైదరాబాద్ అని అన్నారు. అందుకే... కేవలం ఉత్పత్తి చేయడమే కాకుండా, నేటి అవసరాలకు అనుగుణంగా కొత్త ఔషధాలను కనుగొనే కేంద్రంగానూ హైదరాబాద్ ను తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. అలాగే... గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్ గానూ మార్చేందుకు ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, ఆటోమేషన్ ఇన్ బయోలాజిక్స్ మాన్యుఫాక్చరింగ్, డేటా ఆధారిత ప్రెసిషన్ మెడిసిన్ , కంప్యూషనల్ బయాలజీ, బయో మాన్యుఫాక్చరింగ్ 4.ని తదితర రంగాల్లో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని దిగ్గజ పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు.

# నేడుహైదరాబాద్‌కు 3వ దమ్మ యాత్ర

**స్వాగతం పలకనున్న మంత్రి జూపల్లి కృష్ణారావు**

హైదరాబాద్,ఫిబ్రవరి17 : లోక కల్యాణం, ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ థాయిలాండ్, భారతదేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు చేపట్టిన చారిత్రాత్మక '3వ దమ్మ పాదయాత్ర' బుధవారం (ఫిబ్రవరి 18న) మధ్యాహ్నం 1:00 గంటలకు నగరంలోని ఐమ్యాక్స్ పక్కన గల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోనుంది. ఈ పవిత్ర దమ్మ యాత్రకు పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు స్వాగతం పలకనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రముఖులు పాల్గొంటారు.
÷ఠితమ బుద్ధుడు బోధించిన శాంతి, కరుణ సందేశాలను చాటిచెప్పే లక్ష్యంతో సాగుతున్న ఈ పాదయాత్ర కర్ణాటకలోని సిద్ధార్థ బుద్ధ విహార్ నుంచి ప్రారంభమైంది. సుమారు 400 కిలోమీటర్లకు పైగా కాలినడకన సాగే ఈ యాత్ర మార్చి 1న నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం చేరుకోనుంది. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం, భిక్షువులు హుస్సేన్ సాగర్ లోని చారిత్రాత్మక బుద్ధ విగ్రహాన్ని దర్శించుకుంటారు.
÷ాయ్‌లాండ్‌కు చెందిన ప్రా సోంగ్‌శాక్ కోవిడో నేతృత్వంలో, గగన్ మాలిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ యాత్ర నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 18 సాయంత్రం పాదయాత్ర మహబోధి బుద్ధ విహార్‌కు చేరుకోనుంది, భిక్షువులు ఫిబ్రవరి 19 వరకు అక్కడే విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం ఉప్పల్, ఇబ్రహీంపట్నం, కొండమల్లేపల్లి మీదుగా ప్రయాణించి మార్చి 1న బుద్ధవనం వద్దకు యాత్ర చేరుకోనుంది. ఈ పాదయాత్ర ప్రపంచ శాంతిని ప్రోత్సహించే ఒక గొప్ప ఆధ్యాత్మిక-సాంస్కృతిక ఘట్టమని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య పేర్కొన్నారు.

# మేకలపై చిరుత దాడి

అనంతపురం,ఫిబ్రవరి 17(ఆర్ఎన్ఎ): గుడిబండ మండలంలోని చిగతుర్పి గ్రామంలో లింగప్పకు చెందిన రెండు మేకలు చిరుతదాడిలో మృతిచెందాయి. బాధితుడు లింగప్ప ఇంటివద్ద కట్టేసిన మేకలపై ఆదివారం రాత్రి చిరుత దాడి చేసి చంపింది. దీంతో రూ.20వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకుని మేకల కళేబరాలను పరిశీలించారు. అనంతరం పశువైద్యాధికారులతో పోస్ట్‌మార్టం నిర్వహించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెట్రోల్ పోసి మహిళ హత్యకు పన్నాగం

**ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ**
**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

మహబూబాబాద్,ఫిబ్రవరి17 : వివాహితను ఓ ఉన్మాది హత్య చేసేందుకు యత్నించిన ఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడూరు మండలానికి చెందిన ఓ మహిళ తన భర్తతో మనస్పర్ధల కారణంగా వేరుగా ఉంటుంది. ఇద్దరు పిల్లలను వసతిగృహంలో చదివిస్తూ స్థానికంగా కూరగాయల దుకాణం నడిపిస్తూ జీవిస్తోంది. ఈ క్రమంలో అంజయ్య అనే వ్యక్తి.. సదరు మహిళతో సాన్నిహిత్యం పెంచుకున్నాడు. తనను వివాహం చేసుకోవాలని ఆమెను వేధించడం మొదలుపెట్టాడు. దీంతో ఆమె తనకు ఇది వరకే వివాహమైందని.. భర్త, పిల్లలు ఉన్నారని చెప్పి హైదరాబాద్‌కు మకాం మార్చింది. ఇటీవల ఆ మహిళ మహబూబాబాద్‌లో ఉంటున్న తన తల్లి ఇంటికి వచ్చి ఉంటుంది. సమాచారం తెలుసుకున్న అంజయ్య అక్కడికి వచ్చి తనను నిరాకరించిందన్న కోపంతో ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ క్రమంలో అంజయ్యకు మంటలు అంటుకున్నాయి. ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు మొదట పట్టణ ప్రభుత్వ ఆస్పత్రికి, అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. మహిళ తల్లి ఫిర్యాదు మేరకు అంజయ్యపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# స్విమ్మింగ్ పూల్‌లో పడి వైద్యవిద్యార్థి మృతి

అనంతపురం,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): స్విమ్మింగ్ పూల్‌లో పడి వైద్యవిద్యార్థి మృతి చెందిన ఘటన అనంతపురం జిల్లా గార్లదిన్నెలో చోటుచేసుకుంది. అనంతపురం మెడికల్ కాలేజీలో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఈత కొట్టడానికి మంగళవారం గార్లదిన్నెలోని ఓ స్విమ్మింగ్ పూల్‌కు వెళ్లారు. మోహన్ (20) అనే విద్యార్థి ప్రమాదవశాత్తు స్విమ్మింగ్ పూల్‌లో లోతు ఎక్కువగా ఉన్నచోట మునిగి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# జెఇఇ మెయిన్ పరీక్షలో మెరిసిన బీసీ విద్యార్థులు

**పరీక్ష కు హాజరైన 318 మంది విద్యార్థులు**
**100పర్సెంటైల్ పైగా సాధించిన 5గురు విద్యార్థులు**
**80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించిన 28మంది విద్యార్థులు**
**అభినందించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్,ఫిబ్రవరి17 : దేశవ్యాప్తంగా మొదటి విడతలో జరిగిన జెఈఈ మెయిన్ ప్రవేశ పరీక్షలో బీసీ గురుకుల ఇంటర్ విద్యార్థులు 318 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో ఐదుగురు విద్యార్థులు 90 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారు. మరో 28మంది విద్యార్థులు 80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారు. బాలికల విభాగంలో ఏ. నిత్య (92.19) , సిహెచ్ గాయత్రి ( 91.50), ఎం. సహస్ర ( 87.69), పి. చరిత(86.20), ఎం. స్నేహ(85.09) పర్సంటైల్ సాధించారు. బాలుర విభాగంలో ఎం. నరేందర్(91.58), ఆర్ . కౌశిక్ (91.25), బి.మల్లేష్( 90.50), బి.హరీష్ (89.19), డి.రోహన్(88.05) పర్సంటైల్ సాధించారు. గతంలో రెండు సీఓఈ లలో విద్యార్థులకు పోటీ పరీక్షలకు కోచింగ్ ఇస్తుండగా తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పది సీఓఈ లను ఏర్పాటు చేయడమే కాకుండా లాంగ్ టర్మ్ కోచింగ్ కూడా ఇస్తున్నదని ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యార్థులు అధిక సంఖ్యలో పోటీ పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించారని, రానున్న రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆకాంక్షించారు. అత్యుత్తమ ప్రతిభను చూపిన విద్యార్థినీ, విద్యార్థులను, బోధనా సిబ్బందిని మంత్రి , బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఈ. శ్రీధర్ , ఐఏఎస్, ఎంజెపి సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఐఎఫ్ఎస్ అభినందించారు.

# మొహాలిలో స్కూళ్లకు బాంబు బెదరింపులు

**సిఎం మాన్ చికిత్స పొందుతున్న ఆసపత్రికి కూడా మెయిల్**
**తనిఖీలు చేపట్టిన పోలీసులు**

మొహాలీ,ఫిబ్రవరి17 : పంజాబ్ మొహాలీలోని కొన్ని స్కూళ్లకు మంగళవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. వీటితోపాటు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ చికిత్స తీసుకుంటున్న ఫోర్టిస్ ఆసుపత్రికి కూడా మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ ఘటనపై మొహాలీ సీనియర్ పోలీసు అధికారి మాట్లాడుతూ..'మొహాలీలో కొన్ని స్కూళ్లతోపాటు, ఫోర్టిస్ ఆసుపత్రికి కూడా బాంబు బెదిరింపులొచ్చాయి. వెంటనే బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టాము. బాంబు బెదిరింపులు రావడంతో.. ఫోర్టిస్ ఆసుపత్రిలో అత్యవసర సేవలు మాత్రమే కొనసాగుతున్నాయి. అత్యవసరం కానీ సేవల్ని నిలిపివేశాము. స్కూళ్లలో కూడా తనిఖీలు చేపట్టాము' అని ఆయన అన్నారు. ÷ాగా, పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ ఫోర్టిస్ ఆసుపత్రిలో చికిత్స కోసం సోమవారం అడ్మిట్ అయ్యారు. సోమవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన భగవంత్‌మాన్ కొద్ది గంటల తర్వాత ఆయాసంతో బాధపడుతూ మళ్లీ అడ్మిట్ అయ్యారు అని అధికార వర్గాలు తెలిపాయి. ఫిబ్రవరి 11న మొహాలీలో 16 ప్రైవేటు స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చాయి. పోలీసులు ఆ స్కూళ్లలో తనిఖీలు చేపట్టారు.

# సంత్ సేవాలాల్ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం

- పర్యాకట ప్రాంతంగా అభివృద్ధి చెందేలా ఏర్పాటు
- నల్లమల మద్దిమడుగు ప్రాంతంలో స్థల అన్వేషణ
- ఎంపి, ఎమ్మెల్యలేతో కలసి అధికారుల పరిశీలన



హైదరాబాద్,ఫిబ్రవరి17 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి కే .యస్ శ్రీనివాస్ రాజ్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, ఇతర గిరిజన నాయకులు మరియు అధికారులు కలిసి నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలం మద్దిమడుగు గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ స్థాపనకు ప్రతిపాదించిన 20 ఎకరాల స్థలాన్ని వారితో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య కార్యదర్శి శ్రీనివాస్ రాజ్ మాట్లాడుతూ..., గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని దేశంలోనే అతిపెద్దదిగా నిర్మించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి, స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు పేర్కొన్నారు. లంబాడీల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా విగ్రహ నిర్మాణానికి సంబంధించి పది నెలల్లో పక్కా ప్రణాళికలు రూపొందించి, త్వరలో అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపాదిత స్థలం నల్లమల్ల అటవీ ప్రాంత పరిధిలో ఉండటంతో భౌగోళిక పరిస్థితులు, భద్రతా అంశాలు, రవాణా సౌకర్యాలు మరియు ప్రజలకు సులభ వసతులు ఉండేలా వంటి అంశాలను అధికారులు సమగ్రంగా చర్చించి ప్రణాళికలు రూపొందించి ముఖ్యమంత్రికి సమర్పించనున్నట్లు తెలిపారు. స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు. బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడిగా గుర్తింపు పొందిన సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ నిర్మాణం ద్వారా సమాజానికి, దేశానికి గౌరవ సూచకంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. స్థానిక గిరిజన నాయకులతో చర్చించి అందుకు అనుగుణంగా విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం దేశానికి ఒక దిక్సూచిగా నిలుస్తుందని నల్లమల్ల ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి సంకల్పించడం ఎమ్మెల్యేగా నా అదృష్టంగా భావిస్తున్నానని, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలోనే నల్లమల్ల ప్రాంతం సుస్థిరంగా నిలిచిపోయేలా ముఖ్యమంత్రి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కృష్ణా నదిపై వంతెనను నిర్మిస్తే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు రవాణ సౌకర్యంతో పాటు మద్దిమడుగు పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ....ంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పం ముఖ్య మంత్రికి బలంగా ఉండడం గిరిజనుల అదృష్టంగా భావిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. సమ్మక్క సారక్క జాతరలో ఏ విధమైన అభివృద్ధి చెందిందో మద్దిమడుగు అదే తరహాలో అభివృద్ధి చెందాలని సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారని, మైదాన ప్రాంతంలో నివసించే గిరిజనులను అభివృద్ధి పరచాలని ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఉందని అదే స్థాయిలో ముఖ్యమంత్రి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్లో సంత్ సేవాలాల్ విగ్రహాలకు ఆదర్శంగా తీసుకొని నల్లమల్లలో అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసే విగ్రహాన్ని దేశస్థాయి ప్రతిష్టను ప్రతిబింబించేలా ఉంటుందని ఎంపీ ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ÷రిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గిరిజన ల అదృష్టంగా భావిస్తున్నామని, గిరిజన ప్రాంతాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు అదేవిధంగా గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పరుస్తూ వారి ఆర్థిక స్థితిగతులను పెంచే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆలోచనలు ముందుకు తీసుకుపోయే విధంగా జిల్లా యంత్రాంగం అన్ని వసతులతో పాటు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.విగ్రహ ఏర్పాట్లకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ విగ్రహ ఏర్పాట్లు రానున్న సంవత్సర కాలంలో పూర్తిచేసేలా నిరంతరం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ , ఆలిండియా బంజారాల నాయకుడు రామ్ నాయక్, ఇతర గిరిజన నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వారణాసిలో శివభక్తుడిగా కనిపిస్తా: ప్రకాశ్ రాజ్

భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం పాన్ వరల్డ్ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు సినిమా విషయాలపై గోప్యత పాటించిన రాజమౌళి, ఇటీవల ఒక్కో అప్డేట్‌ను బయట పెడుతూ అభిమానుల్లో హైప్‌ను మరింత పెంచుతున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబు 'రుద్ర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండగా, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా 'మందాకిని' పాత్రలో నటిస్తోంది. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' పాత్రలో కనిపించనున్నాడు. ఈ ముగ్గురు ప్రధాన పాత్రల ఫస్ట్ లుక్స్‌ను ఇప్పటికే చిత్రబృందం విడుదల చేయగా, టైటిల్ టీజర్ ద్వారా 'వారణాసి వరల్డ్' ఎలా ఉండబోతుందో ఒక విజువల్ శాంపిల్‌ను చూపించారు. ఓ హాలీవుడ్ ఇంటర్వ్యూలో రాజమౌళి సినిమా జానర్, కథ నేపథ్యంపై స్వల్ప హింట్స్ కూడా ఇచ్చారు. ఇదిలా ఉండగా, ఈ చిత్రంలో రామాయణానికి సంబంధించిన ఓ ఎపిసోడ్ కూడా ఉండబోతుందని రాజమౌళి స్వయంగా వెల్లడించారు. కొన్ని నిమిషాల పాటు మహేష్ బాబు శ్రీరాముడి పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. ఆ ఎపిసోడ్ షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యిందని, ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయని సమాచారం. ఈ అంశం సినిమా మీద అంచనాలను మరింత పెంచింది. ఇక తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ ఈ సినిమాలో నటిస్తున్న విషయం కొంతకాలం క్రితమే వెల్లడించగా, ఇప్పుడు తన పాత్రను కూడా స్వయంగా బయటపెట్టారు. ఇటీవల ఓ



న్యూస్ ఛానల్ డిబేట్‌లో పాల్గొన్న ఆయన, 'వారణాసి' చిత్రంలో తాను మహా శివభక్తుడి పాత్ర పోషిస్తున్నానని తెలిపారు. ఈ పాత్ర తన నటనా జీవితంలో మరో ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రకాశ్ రాజ్ గతంలో రాజమౌళి




దర్శకత్వంలో వచ్చిన 'విక్రమార్కుడు' చిత్రంలో నటించారు. అలాగే మహేష్ బాబుతో 'రాజకుమారుడు' నుంచి 'గుంటూరు కారం' వరకు అనేక హిట్ చిత్రాల్లో కలిసి నటించారు. వీరిద్దరి కాంబినేషన్‌కు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆదరణ ఉంది. గతంలో 'ఢమరుకం' చిత్రంలో శివుడి పాత్రలో కనిపించిన ప్రకాశ్ రాజ్, ఇప్పుడు శివభక్తుడిగా నటించడం విశేషం. ప్రస్తుతం 'వారణాసి' తదుపరి షెడ్యూల్‌కు చిత్రబృందం సిద్ధమవుతోంది. విజువల్ గ్రాండియర్, మైథాలజీ ఎలిమెంట్స్, యాక్షన్ అడ్వెంచర్ మేళవింపుతో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సమ్మర్ సీజన్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అభిమానులు మాత్రం ఈ సినిమాను భారతీయ సినిమా గర్వంగా నిలిచే ప్రాజెక్ట్‌గా భావిస్తూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తున్నా


## హే బలవంత్ హీరోయిన్ శివాని నగరం

'ఇది సుహాస్‌తో నా రెండో సినిమా. కెరీర్‌లో నా మూడో సినిమా. ఇంతకు ముందు చేసిన సినిమాలో ఇంటెన్స్ క్యారెక్టర్ చేశాను. ఇందులో లైటర్ వెయిన్‌లో సాగే ఎంటర్‌టైన్‌మెంట్ పాత్ర. ఎంజాయ్‌చేస్తూ ఈ పాత్ర చేశా. వినోదంతోపాటు ఇందులో ఫాదర్ అండ్ సన్ ఎమోషన్ కూడా బావుంటుంది' అని శివాని నగరం అన్నారు. సుహాస్‌కి జోడీగా ఆమె నటించిన చిత్రం 'హే బలవంత్'. 'హే భగవాన్' అనే టైటిల్‌తో రూపొందిన ఈ సినిమాను కొన్ని కారణాల దృష్ట్యా 'హే బలవంత్'గా మార్చారు. గోపీ అచ్చర దర్శకుడు. బి.నరేంద్రరెడ్డి నిర్మాత. బన్నీవాస్, వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ నెల 20న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో శివాని నగరం విలేకరులతో ముచ్చటించింది. 'వినగానే నచ్చిన కథ ఇది. వినోదంతోపాటు కలర్‌ఫుల్ విజువల్స్, మంచి మ్యూజిక్ కూడా ఇందులో ఉంది. నా పాత్ర, సుహాస్ పాత్ర, నరేష్, వెన్నెల కిశోర్ ఇలా అన్ని పాత్రలూ మిమ్మల్ని నవ్విస్తాయి. సుహాస్ మంచి నటుడు, ఫ్రెండ్లీ కూడా. ఇందులో మా కాంబినేషన్ సీన్స్‌ని ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు' అని చెప్పారు. తెలుగు మాత్రమే కాక, ఇతర భాషల నుంచి కూడా అవకాశాలు వస్తున్నాయని, సెలక్టీవ్‌గా సినిమాలు చేస్తున్నాననీ, తమిళంలో రెండు సినిమాలు నిర్మాణ దశలో ఉన్నాయని, తెలుగులో రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయని శివాని నగరం తెలిపారు.




# స్టార్‌గా ఎదగడం మామూలు విషయం కాదు

## నటి మృణాళ్ ఠాకూర్



సినిమా ఇండస్ట్రీలో బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి స్టార్‌గా ఎదగడం అంటే చిన్న విషయం కాదు. అందులోను ముఖ్యంగా హీరోయిన్ లకు.. ఎంత అందంగా ఉన్నప్పటికి స్టార్ డమ్ సంపాదించుకోవాలి అంటే తిప్పలు పడాల్సిందే. కొంత మందికి అదృష్టం బాగుండి అవకాశాలు వస్తాయి అందులో మృణాల్ ఠాకూర్ ఒకరు. తన అందం, అభినయంతో సౌత్ నార్త్ ప్రేక్షకులను మాయ చేస్తున్న ఈ ముద్దుగుమ్మ, ప్రస్తుతం ఆమె నటించిన లేటెస్ట్ మూవీ 'దో దీవానే షెహర్ మే' విడుదల సిద్ధంగా ఉంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మృణాల్ తన కెరీర్ తొలినాళ్లలో పడ్డ కష్టాలను పంచుకుంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

మంచి పాత్రల కోసం దర్శకుల వెంట పడటంలో ఏమాత్రం తప్పు లేదని మృణాల్ స్పష్టం చేశారు.. 'మనం ఒక పాత్ర కోసం ఎంత ఆకలితో ఉన్నామో తెలిస్తేనే దర్శకుల ఆలోచనా విధానం మారుతుంది' అని ఆమె అభిప్రాయపడ్డారు. తన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' అవకాశం కూడా అలానే వచ్చిందని ఆమె వెల్లడించారు. దర్శకుడు రవి ఉద్యావర్ తెరకెక్కించిన 'మామ్' సినిమా చూసి ఫిదా అయిపోయిన మృణాల్, నేరుగా ఆయన్ని కలిసి.. 'సర్, మనం సినిమా ఎప్పుడు చేస్తున్నాం?' అని అడిగేశారట. ఆమెలోని ఆ ధైర్యమే నేడు ఈ భారీ ప్రాజెక్టులో అవకాశం తెచ్చిపెట్టింది. గతాన్ని గుర్తుచేసుకుంటూ.. 'మొదట్లో నాకు పని ఎలా అడగాలో కూడా తెలియదు. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్య ధర్ గారినే నేను మొదటిసారి అవకాశం అడిగాను. ఒక అవుట్‌సైడర్‌గా నా ముఖం వాళ్లకు కనిపించేలా చేసుకోవడానికి 'సర్, నేను ఇక్కడే ఉన్నాను.. నన్ను ఒకసారి కాస్ట్ చేయండి' అని బతిమిలాడేదాన్ని' అంటూ మృణాల్ ఎమోషనల్ అయ్యారు. సిద్ధాంత్ చతుర్వేదితో కలిసి ఆమె నటించిన ఈ రొమాంటిక్ డ్రామా ఫిబ్రవరి 20న




థియేటర్లలోకి రానుంది. అరేంజ్డ్ మ్యారేజ్ నేపథ్యంలో సాగే ఈ కథ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మృణాల్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# సేయాన్‌తో వస్తున్న శివకార్తికేయన్

కోలీవుడ్ సెన్సేషనల్ స్టార్ శివకార్తికేయన్ తన 26వ సినిమా అప్‌డేట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. గతేడాది 'అమరన్' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న శివకార్తికేయన్–కమల్ హాసన్ కాంబో, ఇప్పుడు 'సేయోన్' అనే పవర్‌ఫుల్ ప్రాజెక్ట్‌తో మళ్ళీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఫిబ్రవరి 16న ఈ చిత్ర టైటిల్‌తో ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన మేకర్స్ తాజాగా ఫస్ట్ గ్లింప్స్‌ను వదిలారు. ఫస్ట్ గ్లింప్స్‌లో శివకార్తికేయన్ సాంప్రదాయ ధోతీ, విభూతి మరియు రుద్రాక్షలతో కనిపిస్తూనే, చేతిలో కాగడా పట్టుకుని ఊగిపోతున్నట్లు కనిపిస్తున్నాడు. శివకార్తికేయన్ పాత్ర చూస్తుంటే.. ఈ సినిమా తమిళ దేవుడు మురుగన్ (సుబ్రహ్మణ్య స్వామి) అంశతో ముడిపడి ఉన్నట్లు తెలుస్తోంది. 'సేయోన్' అంటే రాజు అని అర్థం. మురుగన్‌ని తమిళంలో 'సేయోన్' అని కూడా పిలుస్తారు. లోకనాయకుడు కమల్ హాసన్ తన సొంత బ్యానర్ 'రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్' పై ఆర్. మహేంద్రన్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'అమరన్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత వీరు కలిసి చేస్తున్న రెండో సినిమా కావడంతో ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన మొదటి చిత్రం 'తాయ్ కిళవి' విడుదలకు ముందే శివకార్తికేయన్ ఆయన ప్రతిభను గుర్తించి ఈ భారీ అవకాశం ఇచ్చినట్లు సమాచారం.




# దురంధర్-2 మూవీకి ఆటకం




ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న 'ధురంధర్ 2' చిక్కుల్లో పడింది. ఈ సినిమా నిర్మాణ సంస్థ ముంబయిలో షూటింగ్ చేసుకోవడానికి వీల్లేదని దీనిపై బ్యాన్ విధించాలని బృహన్ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ బ్యాన్ ప్రభావం షూటింగ్‌పై పడనుంది. ముంబయిలో చిత్రీకరణకు అనుమతి ఇవ్వాలని నిర్మాణ సంస్థ అప్లై చేసుకోగా.. దానికి మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు ఇవ్వలేదు. అంతేకాకుండా దీనిపై శాశ్వతంగా బ్యాన్ విధించాలని ప్రభుత్వాన్ని కోరింది. గతంలో షూటింగ్ నిర్వహించిన సమయంలో టీమ్ నిబంధనలను ఉల్లంఘించిందని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కార్పొరేషన్ వెల్లడించింది. ముంబయిలోని పలు వీధుల్లో ఇటీవల దీని షూటింగ్ జరిగిందని ఆ సమయంలో క్రాకర్లు, మండే పదార్థాలు ఉపయోగించారని అది షరతులను ఉల్లంఘించినట్లేనని అధికారులు పేర్కొన్నారు. ఆదిత్యధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన చిత్రం 'ధురంధర్'. గతేడాది చివర్లో విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్‌గా 'ధురంధర్:ది రివెంజ్' రానుంది. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999